వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టికలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడీ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 142 విశాఖపట్నం, 15 మార్చి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జూలై నుండి విశాఖిలో పాలన

అమరావతి: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో జరిగిన కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జూలైలో విశాఖపట్నానికి వెళ్తున్నామని మంత్రుల వద్ద వ్యాఖ్యానించారాయన. దీంతో.. అక్కడి నుంచి ప్రభుత్వ పాలనకు దాదాపుగా ముహూర్తం ఖరారు అయినట్లు తెలుస్తోంది.

విశాఖ పాలనా రాజధాని అని గతంలో సీఎం జగన్ స్పష్టమైన ప్రకటన చేశారు. తానూ విశాఖకు షిఫ్ట్ అవుతానని ఢిల్లీలో ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఎప్పటి నుంచి విశాఖ నుంచి పాలన కొనసాగిస్తారనే ఆసక్తి నెలకొంది. అయితే.. మంగళవారం కేబినెట్ భేటీలో సీఎం జగన్.. విశాఖ నుంచి పాలనపై మంత్రుల వద్ద ప్రస్తావించినట్లు తెలుస్తోంది. జూలైలో విశాఖకు వెళ్తామని సీఎం జగన్ వాళ్లతో స్పష్టం చేశారు.

అలాగే.. ఎమ్మెల్సీ ఎన్నికలపైనా కేబినెట్‌లో చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల బాధ్యత మంత్రులకు అప్పగించిన సీఎం జగన్.. మంత్రులు సక్రమంగా పని చేయించకపోతే పదవులకు ముప్పు వస్తుందని హెచ్చరించారు కూడా.

50 ఏళ్ల వడ్డీ లేని రుణం కింద కేంద్రం నుంచి ఏపీకి రూ.3,796 కోట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, 2022-23 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.3,796 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పంకజ్ చౌదరి తెలియజేశారు. ఈ మొత్తం దేశంలోని 28 రాష్ట్రాలకు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం ప్రత్యేక సహాయం కోసం స్కీమ్‌లో భాగంగా మంజూరైన మొత్తం రూ.85,877 కోట్లలో భాగం. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ 2022-23 బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.లక్ష కోట్ల దీర్ఘకాలిక, 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని ప్రతిపాదించారు.

2022-23కి సంబంధించిన రుణ మొత్తాన్ని వివిధ రాష్ట్రాలకు పన్నుల పంపిణీలో వారి వాటాకు అనులోమానుపాతంలో కేటాయించారు మరియు ఈ నిధిని మంజూరైన ప్రయోజనం కోసం మాత్రమే ఉపయోగించాలని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన మొత్తంలో ఎక్కువ భాగం విద్య, ఆరోగ్య రంగాల్లో మూలధన పెట్టుబడులకు వినియోగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 26 జిల్లాల్లో పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్ట్ "మన బడి నాడు నేడు" ఫేజ్-2 అమలు కోసం రూ.1,738 కోట్ల భారీ మొత్తం మంజూరు చేయబడింది. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో భవనాల నిర్మాణం, పరికరాల కొనుగోలు, చాలా జిల్లాల్లో రెండో ఐ పీహెచ్‌సీ భవనాల నిర్మాణానికి మరో రూ.1504 కోట్లు మంజూరయ్యాయి. మిగిలిన రూ.554 కోట్లు YSR జిల్లాలో పారిశ్రామిక నీటి సరఫరా మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ప్రాజెక్ట్ కోసం ఆమోదించబడ్డాయి.

(మిగతా 2లో)

విశాఖ వేదికగా ఈ నెల 28 నుంచి 30 వరకు జి-20 దేశాల సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో మరో ప్రతిష్టాత్మక సదస్సు జి-20 ఈ నెల 28 నుండి 30వ తేదివరకు విశాఖ వేదికగా నిర్వహించబడుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం సాయంత్రం ఎ.యు కన్వేషన్ హాలు నందు పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, జి.వి.ఎం.కమిషనర్ పి.రాజాబాబు కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించి జి-20 సదస్సుకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 27వ తేది నుండి వివిధ దేశాలకు చెందిన డెలిగేట్స్ విశాఖ చేరుకుంటారని తెలిపారు. సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు జి-20 సదస్సులో పాల్గొంటారని అన్నారు. విశాఖ విమానాశ్రయంలో విదేశాల నుండి వచ్చే ప్రతి నిధులకు మన సాంప్రదాయాల ప్రకారం స్వాగత ఏర్పాట్లు చేయుట జరుగుతుందని అన్నారు. 28వ తేదిన ప్రతినిధుల ప్యానల్ చర్చలు ఉంటాయని అదే రోజు రాత్రి అతిధులకు గాలా డిన్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. 29వ తేది ఉదయం యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ఉంటాయని, అనంతరం ప్యానల్ చర్చలు జరుగుతాయన్నారు. 30వ తేది ప్యానల్ చర్చలు అనంతరం విశాఖ మున్సిపల్ కమిషనర్ ఎంపిక చేసిన మూడు ప్రాంతాలను విదేశీ ప్రతినిధులకు సూపించడం జరుగుతుందన్నారు. 31వ తేది ఉదయం సిటీ ప్లానర్స్, మున్సిపల్ కమిషనర్స్ ఇతర ఉన్నత అధికారులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

అదే విధంగా ఈ నెల 18వ తేది నుండి 26వ తేది వరకు "జన్ భాగీదారీ" కింద వివిధ కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 18వ తేది ఉదయం సిటిలో యోగా డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 19వ తేది ఆర్.కె.బీచ్ నుండి 3K, 5K, 10K మారథాన్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. 22వ తేది మాక్ జి-20 సదస్సు నిర్వహణ, 24వ తేదిన జి.వి.ఎం .సి ఆధ్వర్యంలో సాగర తీర స్వచ్ఛత కార్యక్రమం, 25వ తేదిన ఫ్రీ ఆర్ట్ కాంటెస్ట్, 26వ తేదిన వైజాగ్ కార్నివాల్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.

పోలీసు కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ జి-20 సదస్సు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు 2350 మంది పోలీసు సిబ్బంది ని వినియోగించడం జరుగుతుందన్నారు. డెలిగేట్స్ విమానాశ్రయం చేరిన దగ్గర నుండి వారికి ఏర్పాటు చేసిన వసతి , వారు సందర్శించే ప్రాంతాలలో సెక్యూరిటీ

(మిగతా 2లో)

వాడవాడలా యజ్ఞయాగాదులకు ప్రతిపాదించాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లోక కళ్యాణార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా యజ్ఞయాగాదులు చేపట్టాలని విశాఖ శ్రీ శారదాపీఠం ప్రతిపాదించిందని ఆ పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి తెలిపారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే ధార్మిక పరిషత్ సమావేశంలో ఈ ప్రతిపాదనపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మంగళవారం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని స్వాత్మానందేంద్ర స్వామి సందర్శించారు. భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలంలో కుంభాభిషేకం చేపట్టడానికి

అవసరమైన ప్రణాళికపై స్వరూపానందేంద్ర స్వామి సూచన మేరకు పండితులు, స్థానాచార్యులు, అధికారులతో

(మిగతా 2లో)

బల్క్ డ్రగ్ పార్క్‌కు కేంద్రం నుండి వెయ్యి కోట్లు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయదలచిన బల్క్ డ్రగ్ పార్క్‌లో ఉమ్మడి మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యి కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు రసాయన, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా వెల్లడించారు. బల్క్ డ్రగ్ పార్క్‌లో మౌలిక వసతుల కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు.

రాజ్యసభలో మంగళవారం వైస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ దేశంలో బల్క్ డ్రగ్ పార్కుల ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ఫార్మాసూటికల్స్ విభాగం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో ఎయిర్ కార్గో టెర్మినల్, విశాఖ పోర్టులో కంటైనర్ టెర్మినల్ వంటి రవాణా వసతులు సిద్ధంగా ఉన్నందున ఫార్మా కంపెనీలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని బల్క్ డ్రగ్ పార్క్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ బల్క్ డ్రగ్ పార్క్ ద్వారా

(మిగతా 2లో)

నేటి విద్యార్థులే మన ప్రపంచ భవిష్యత్తు నిర్దేశకులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చాట్ జిపిటి మరియు సాంకేతిక పురోగతులు ప్రస్తుత విద్యా వ్యవస్థను ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి - డాక్టర్ శ్రీనుబాబు గేదెల, సీఈఓ, పల్సస్ గ్రూప్. సృజనాత్మకత గల విద్యార్థులే నూతన ఆవిష్కరణలు, కొత్త వ్యాపారాలు ప్రారంభించి ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తారు.- డాక్టర్ శ్రీనుబాబు గేదెల, సీఈవో, పల్సస్ గ్రూప్ విద్య కేవలం డిగ్రీ పొందడమే కాదుపీ ఇది మీ జ్ఞానాన్ని అవసరమైనప్పుడు ఎక్కడ, ఎలా ఉపయోగించాలో తెలియాలి. శ్రీనుబాబు గేదెల, పల్సస్ గ్రూప్ సీఈవో ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ 72వ వార్షిక వేడుకలు మార్చి 14, 2023న విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అసెంబ్లీ హాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్సస్ గ్రూప్ సీఈవో డాక్టర్ గేదెల శ్రీనుబాబు హాజరయ్యారు. డాక్టర్ శ్రీనుబాబు ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ పూర్వవిద్యార్థి, అక్కడ అతను 2004లో బి.ఫార్మా, పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు పిహెచ్‌డి పూర్తి చేశాడు. మరియు తరువాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి పోస్టుడాక్టోరల్ పూర్తి చేసాడు. డాక్టర్ శ్రీనుబాబు గేదెల "విద్యార్థులు

విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా మారడంలో సాంకేతిక పురోగతి యొక్క పాత్ర" గురించి ప్రసంగించారు.

వ్యవస్థ చనిపోతుంది. ఎల్లప్పుడూ ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ వారి స్వంత సాంకేతిక అభివృద్ధితో వారి స్వంత భవిష్యత్తును కలిగి ఉంటారు అని చెప్పారు.

నేటి వ్యాపారవేత్తలలో ఎక్కువ మంది మొదటి తరం వ్యాపారవేత్తలు, ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, మరియు ఫ్లిప్‌కార్ట్, స్విగ్గీ మొదలైన కొన్ని భారతీయ స్టార్టప్‌లు. సమస్యను గుర్తించండి, దానికి సాంకేతిక పరిష్కారాన్ని పొందండి, ఆపై అది వ్యాపారంగా లేదా సంస్థగా

(మిగతా 2లో)

కోలాహలంగా జనసేన వార్షికోత్సవం

విజయవాడ : ఏపీలో జనసేన పార్టీ పెట్టి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మచిలీపట్నంలో ఇవాళ జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తోంది. ఈ సభపై జనసేన పార్టీతో పాటు అన్ని పార్టీల్లోనూ భారీ అంచనాలున్నాయి. ఈ సభలో పవన్ చేసే వ్యాఖ్యలతో పాటు ప్రకటించే నిర్ణయాలు ఉత్కంఠ రేపుతున్నాయి.

మచిలీపట్నంలో జరిగే జనసేన పదో ఆవిర్భావ దినోత్సవ సభకు అధినేత పవన్ కళ్యాణ్ విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లాలని నిర్ణయించారు. అలాగే విజయవాడ నుంచి మచిలీపట్నం వరకూ తన ప్రచార వాహనం వారాహిపై తొలిసారి పవన్ బయలుదేరాలని నిర్ణయించారు. దీంతో పవన్ వారాహి వాహనం తొలియాత్ర ప్రారంభించింది.

విజయవాడ బందరు రోడ్డులోని ఆటోనగర్ టెర్మినల్ దగ్గర మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరాల్సిన పవన్ కళ్యాణ్ నోవోటెల్ హోటల్ నుంచి ఆలస్యంగా చేరుకున్నారు. అప్పటికే పవన్ కళ్యాణ్ రాక కోసం ఎదురుచూస్తున్న అభిమానాలు పెద్ద ఎత్తున

(మిగతా 2లో)

సింహాచలం శ్రీ సత్తెమ్మ తల్లి వార్షిక జాతర



సింహాచలం, (విశాఖ సమాచారమ్): సింహాద్రినాథుడి సొదరి, అడవివరం శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పాలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తెమ్మతల్లి మరిడిమాంబ అమ్మవారి వార్షిక జాతర మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా మార్చి14న అమ్మవారి పుట్టినరోజు నేపథ్యంలో ఈ జాతరను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం తెల్లవారుజామున అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి, ఆరాధన నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం క్యూలైన్లలో ఉన్న భక్తులకు దర్శనం కల్పించారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షుడు పి.వేంకటరావు ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం బలిరెడ్డి చినబాప్పారావు కుటుంబ సభ్యుల సహకారంతో వేలాది మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో ప్రసాదాలు, మజ్జిగ, రస్నా కౌంటర్లు ఏర్పాటు చేశారు. సాయంత్రం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆలరించాయి. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భారీగా విద్యుత్ దీపాలంకరణ చేయగా, పరిసర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి జాతరలో పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్ దంపతులు

సత్తెమ్మ తల్లి, మరిడిమాంబ అమ్మవార్ల వార్షిక జాతర సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, స్థానిక 93వ వార్డు కార్పొరేటర్. రాపర్తి కన్నా, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షుడు పి.వెంకటరావు సభ్యులు గంట్ల కనకరాజు,బలిరెడ్డి శ్రీనివాసరావు, స్థానిక నేతలు కర్రి పైడిరాజు, గంట్ల కిరణ్‌బాబు తదితరులు పాల్గొని, మేయర్ దంపతులను సత్కరించారు.

వినియోగం లేని కేబుల్స్, ఎలక్ట్రికల్ పోల్స్‌ను తొలగించండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వినియోగం లేని కేబుల్ వైర్లు, ఎలక్ట్రికల్ పోల్స్ తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఎండాడ జంక్షన్ నుండి ఐ.టి. సెజ్ వరకు అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జి-20 సదస్సుకు దేశ విదేశాల నుండి అతిధులు వస్తున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా విశాఖ నగరం ఒక సుందర నగరంగా తీర్చి దిద్దాలని అందుకు రోడ్డు, జీబ్రా క్రాసింగ్ లైన్స్, పారిశుధ్యం, విద్యుత్ అలంకరణ, పచ్చ దనం, పుట్ పాత్లు నిర్మాణం లాంటి సుందరీకరణ పనులు నాణ్యతతో పూర్తిచేయాలని ఆదేశించారు. వినియోగం లేని అనవసర ఎలక్ట్రికల్ పోల్స్, కేబుల్ వైర్లు, ప్రకటన బోర్డులు ఆక్రమణలు తొలగించాలని, ప్రకటన బోర్డులు సక్రమంగా కట్టాలని, వేలాడే కేబుల్స్ వైర్లు సక్రమంగా కట్టాలని, ఎండాడ చెరువుకు మరమ్మత్తులు చేపట్టి పుట్ పాత్ రెండు వైపులా మరమ్మత్తులు, పెయింటింగ్ వేయించాలని, భవన నిర్మాణ వ్యర్థాలు అక్కడక్కడ వున్నాయని వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎండాడ పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం సరిగా నిర్వహించక పోవడంపై శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే శుభ్రం చేసి డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఐటి సెజ్ బిల్డింగ్ నుండి భీమిలి బీచ్ కలిసే రోడ్డు పాడైనందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, డిడి(హార్టికల్చర్)

(మిగతా 2లో)

ఏపీ కేబినెట్లో మళ్లీ మార్పులు

ఏపీలో మరోసారి కేబినెట్ ప్రక్షాళన తప్పేలా లేదు. ప్రస్తుత కేబినెట్ మంత్రులపై సీఎం జగన్ అసంతృప్తిగా ఉన్నట్లు ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో సంకేతాలు వచ్చాయి. మంత్రులు పనితీరు మార్చుకోకపోతే ఉద్వాసన తప్పదని నేరుగానే సీఎం జగన్ చెప్పేశారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ప్రక్షాళనకు జగన్ కసరత్తు ప్రారంభించినట్లు చర్చ జరుగుతోంది. అలాగే కొత్తగా మంత్రులయ్యే వారి పేర్లు కూడా చక్కర్లు కొడుతున్నాయి.

మళ్లీ జగన్ కేబినెట్ ప్రక్షాళన ? ఏపీలో సీఎం జగన్ తన మంత్రివర్గంలో మరోసారి మార్పులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ఏడాదిలోకి అడుగు పెడుతున్న తరుణంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, అలాగే మంత్రుల పనితీరు వంటి అంశాల్ని దృష్టిలో ఉంచుకుని కేబినెట్ ప్రక్షాళనకు జగన్ కసరత్తు ప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో సీఎం జగన్ మంత్రులతో చేసిన వ్యాఖ్యలు దీనికి ఆజ్యం పోశాయి. దీంతో కేబినెట్ ప్రక్షాళనపై చర్చ మరింత ముదిరింది.

కేబినెట్లో జగన్ సంకేతాలు ? ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే పలు బిల్లుల్ని ఆమోదించిన సీఎం జగన్.. అనంతరం మంత్రులతో పిచ్చాపాటీ మాట్లాడారు. ఇందులో ఆయన పలువురు మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. అలాగే వారిని తమ పనితీరు మార్చుకోకపోతే ఉద్వాసన తప్పదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు తప్పకుండా గెలవాలని వారికి టార్గెట్ ఇచ్చారు. ఇందులో విఫలమైతే మంత్రులపై వేటు పడే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఎవరెవరికి ఉద్వాసన ? ప్రస్తుతం జగన్ కేబినెట్లో మంత్రులుగా ఉన్న వారిలో పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే ప్రచారం మొదలైంది. తాజాగా జరుగుతున్న ప్రచారం మేరకు కేబినెట్ నుంచి ఉద్వాసన పలికే మంత్రుల జాబితా ఎక్కువే కనిపిస్తోంది. ఇందులో ఎంతమందిని తప్పిస్తారో ఇంకా ఫైనల్ కాలేదు. కానీ ప్రస్తుతం చక్కర్లు కొడుతున్న పేర్లలో మాత్రం సీదిరి అప్పలరాజు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, దాడిశెట్టి రాజా, ఏసీపీ విశ్వరూప్, తానేటి వనిత, నారాయణ స్వామి, గుమ్మనూరు జయరాం వంటి వారు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ ముగ్గురు ఎమ్మెల్సీలకు చోటు ? జగన్ ఒక వేళ కేబినెట్ విస్తరణ చేపడితే

ఎంతమందిని తప్పించవచ్చున్న దానిపై నిర్ధారణ కాకపోయినా, కనీసం ముగ్గురిని తప్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వారి స్థానంలో మరో ముగ్గురు ఎమ్మెల్సీలకు చోటు కల్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో తాజాగా ఎమ్మెల్సీలు అయిన కవురు శ్రీనివాస్, మర్రి రాజశేఖర్, తోట త్రిమూర్తులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరిలో మర్రి రాజశేఖర్ కు జగన్ గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. మిగతా ఇద్దరిని సామాజిక సమీకరణాలతో కేబినెట్లోకి తీసుకుంటారని తెలుస్తోంది.

పంచాంగం

బుధవారం 15-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. అష్టమి ప. 03.21
నక్షత్రం : మూల తె. 03.25
వర్జ్యం : ఉ. 01.54 ల 03.26

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

జాతీయ భద్రత మరియు వ్యూహాత్మక అధ్యయన బృందం విశాఖ సందర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత రక్షణ శాఖ లో ఉన్న నేషనల్ డిఫెన్స్ కాలేజి ద్వారా భారతీయ సాయుధ దళాల బ్రిగేడియర్ మరియు తత్సమాన అధికారులు , సివిల్ సర్వీసెస్ కు చెందిన జాయింట్ సెక్రెటరీస్ స్థాయి అధికారులు , 27 మిత్ర దేశాలకు చెందిన సైనిక అధికారులకు నిర్వహిస్తున్న ''జాతీయ భద్రత మరియు వ్యూహాత్మక అధ్యయనం '' స్టడీ కోర్స్ లో భాగంగా 18 మంది సభ్యులతో కూడిన బృందం విశాఖ చేరుకుంది. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున , పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ , జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తో కలిసి బృంద సభ్యులతో మర్యాద పూర్వక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు .ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలో రాష్ట్రం సాధించిన పురోగతి, ఐటీ, పర్యాటకం, పరిశ్రమలు, గ్రామీణ , పట్టణాభివృద్ధి మరియు రాష్ట్ర అభివృద్ధికి మరియు వివిధ రంగాల అభివృద్ధికి దోహదపడిన ఇతర అంశాలు సందర్శన నిమిత్తం బృందం విశాఖ రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ బృంద సభ్యులకు వివరించారు. విశాఖలో పలు పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని , సందర్శించాలని అన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల రక్షణ మరియు భద్రత నిమిత్తం పలు కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. నేర చరితులను గుర్తించడంలో పలు టెక్నాలజీ పద్ధతులు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల రక్షణ కొరకు దిశ యాప్ వినియోగంలోకి తెచ్చినట్లు చెప్పారు. నార్కోటిక్స్ , గంజా వినియోగం కట్టడికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు బృంద సభ్యులకు తెలిపారు. 24 గంటలు నీటి సరఫరా , చెత్త నుండి కరెంట్ తయారీ , నీటిపై తేలియాడే పలకల ద్వారా సోలార్ ఎనర్జీ , సిటీ అభివృద్ధి వంటి పనులు వివరించారు. కార్యక్రమం అనంతరం బృంద సభ్యులను కలెక్టర్ సత్కరించారు.

రెండు రాష్ట్రాలకు డేంజర్ బెల్స్!

మనదేశంతోపాటు ప్రపంచ దేశాలను కోవిడ్ మహమ్మారి అల్లకల్లోలం చేసింది. దాని దుష్ప్రభావాల నుంచి ఇంకా ప్రజలు తేరుకోలేదు. ఇప్పుడు ఇన్ ఫ్లూయెంజా రూపంలో మరో వైరస్ మనదేశంపైన విరుచుకుపడుతోందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో ఈ ఇన్ ఫ్లూయెంజా వైరస్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. శీతాకాలం పోయి వేసవి కాలం వస్తున్నా ఇంకా దగ్గు జలుబు జ్వరం దీర్ఘకాలం పాటు వ్యాధిగ్రస్తుల్లో ఉండటం కలవరం రేపుతోందని అంటున్నారు.

హెచ్3ఎన్2 వైరస్ ఎ రకం వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఏపీ తెలంగాణలోనే కాకుండా మనదేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాలను భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అప్రమత్తం చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కూడా ఐసీఎంఆర్ మార్గదర్శకాలు జారీ చేసింది.

ప్రజా సమూహాలకు దూరంగా ఉండాలని కోవిడ్ కు ఎలాంటి జాగ్రత్తలు పాటించారో అలాంటి జాగ్రత్తలే పాటించాలని ఐసీఎంఆర్ సూచించింది. షేక్ హ్యాండ్ ఇవ్వడం ఆలింగనం చేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొంది. అలాగే బహిరంగంగా ఉమ్మడం చేయరాదని సూచించింది. అందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని వెల్లడించింది. జ్వరం దగ్గు జలుబు తగ్గకపోతే సొంత వైద్యం చేసుకోకుండా వైద్య నిపుణులను సంప్రదించాలని ఐసీఎంఆర్ వెల్లడించింది.

మరోవైపున తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభలు సమావేశాలు జరుగుతున్నాయి. దీంతో హెచ్3ఎన్2 వైరస్ వేగంగా వ్యాపించేందుకు అస్కారముందని అంటున్నారు. చాలామంది మాస్కులు వాడటం లేదని చెబుతున్నారు. ఎంతకూ విడవని దగ్గు జలుబు జ్వరం ఉంటున్నా సాధారణ ఫ్లూ అని ప్రజలు లైట్ తీసుకుంటున్నారని.. ఇదే ప్రమాదం పెంచుతోందని పేర్కొంటున్నారు.

కరోనా కేసులు తగ్గిన తర్వాత భారత్ లో హెచ్3ఎన్2 రకం వైరస్ బారిన పడేవారి సంఖ్య ఎక్కువైందని గణాంకాలు సైతం చెబుతున్నాయి. మరణాల సంఖ్య కూడా క్రమక్రమంగా పెరుగుతుండటం ఆందోళన పెంచుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తత ప్రకటించింది. ప్రధాని మోడీ ఇటీవల ఇన్ ఫ్లూయెంజా వైరస్ ను నియంత్రించడానికి సమావేశం ఏర్పాటు చేసి చర్చించిన సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు 21 హెచ్3ఎన్2 ఇన్ ఫ్లూయెంజా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తిరుపతిలోని ఏఆర్డీఎల్ లో నిర్వహించిన పరీక్షల్లో జనవరిలో 12 ఫిబ్రవరిలో 9 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

మరోవైపు తెలంగాణలో కేసులు మరింత పెరిగిన పక్షంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇందుకోసం రాష్ట్రంలోని నాలుగు కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం రక్షణమూనాలను వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఇన్సిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ కు పంపిస్తున్నట్టు ఫీవర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. కేసుల సంఖ్య పెరిగితే వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఫీవర్ ఆసుపత్రితో పాటూ వరంగల్ ఆదిలాబాద్ లోనూ ప్రారంభిస్తామని వెల్లడించారు.

నేటి విద్యార్థులే మన ప్రపంచ భవిష్యత్తు నిర్దేశకులు

మారుతుంది. నాదే ఉదాహరణగా తీసుకోండి: నేను ఆంధ్రా యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు, నా పరిశోధనకు సంబంధించిన సాహిత్యాన్ని పొందడంలో ఇబ్బంది పడ్డాను. ఇప్పుడు, ఆ సమస్య పరిష్కారం పల్సస్ గ్రూప్‌గా అవతరించింది, ఇది 7,000 మంది ఉద్యోగుల సామ్రాజ్యాన్ని సృష్టించింది, ఇది విద్యార్థులకు మరియు ఆచార్యులకు సమాచారాన్ని అందించడంతో పాటు, భవిష్యత్తులో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సామాన్య ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య మరియు వ్యవసాయ సమాచారాన్ని వారి ఇష్టపడే భాషలో అందించడానికి కృషి చేస్తుంది.

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యాపరమైన ప్రదర్శనలు మరియు ఉత్తమ విద్యార్థులకు మరియు అధ్యాపకుల గుర్తింపు అవార్డులు అందచేశారు.కార్యక్రమంలో ఏ గిరిజ శంకర్ ఫ్యాకల్టీ చైర్మన్ వై రాజేంద్రప్రసాద్ ప్రిన్సిపాల్. కెవి రమణమూర్తి ఫార్మర్ ప్రిన్సిపల్. డాక్టర్ శైలజ, డాక్టర్ కె మురళి కృష్ణ ,డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ కె ఈశ్వర్ కుమార్ పాల్గొన్నారు

కోలాహలంగా జనసేన వార్షికోత్సవం

నినాదాలు చేస్తూ వేచి చూస్తున్నారు. పవన్ రాగానే అభిమానులు ఒక్కసారిగా ముందుకు దూకారు. వారాహి వాహనాన్ని చుట్టుముట్టారు. తన కారులో ఆటోనగర్ చేరుకున్న పవన్ అభిమానుల హర్షధ్వానాల మధ్య వారాహిపైకి చేరుకున్నారు.

విజయవాడ బందరు రోడ్డులోని ఆటోనగర్ బస్ టెర్మినల్ నుంచి మొదలైన వారాహి విజయయాత్ర.. అడుగులో అడుగు వేస్తూ సాగింది. అభిమానులు పోటెత్తడంతో వారాహి వాహనం ముందుకు కదలడం కష్టంగా మారింది. అభిమానులు జయజయ ధ్వానాలు పలుకుతూ పెద్దఎత్తున వారాహిని అనుసరించారు. ఆటోనగర్ టెర్మినల్ నుంచి పవ్వుల మిల్లు సెంటర్, కానూరు కామయ్య తోపు సెంటర్, తాడిగడప సెంటర్, పోరంకి సెంటర్, పెనమలూరు సెంటర్ మీదుగా వారాహి యాత్ర సాగుతోంది.

పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర బయలుదేరగానే అభిమానులు భారీ క్రేన్లతో పూలదండలు ఏర్పాటు చేసి పవన్ కు వేసేందుకు ప్రయత్నించారు. పవన్ కూడావారిని నిరాశపరచకుండా అభివాదం చేస్తూ ముందుకు సాగారు. తనను చూసేందుకు వచ్చిన అభిమానుల్ని ప్రతీ ఒక్కరినీ వారాహి వాహనంపై పలకరించేందుకు ప్రయత్నించారు.

20న విశాఖపట్నంలో ప్రాంతీయ స్థాయి డాక్ అదాలత్

విజయనగరం: విశాఖపట్నం పోస్టల్ రీజియన్ పరిధిలోని తపాలా వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం దృష్ట్యా ఈ నెల 20వ తేదీన విశాఖపట్టణంలో ప్రాంతీయ స్థాయి డాక్ అదాలత్ నిర్వహించనున్నట్లు విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎ. ఈశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎం.వి.పి. జన్ కాంప్లెక్స్ పక్కనున్న పోస్ట్ మాస్టర్ జనరల్ కార్యాలయంలో 20వ తేదీ ఉదయం 11.00 గంటలకు 109వ అదాలత్ జరుగుతుందని, తపాలా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులను ఈ నెల 16వ తేదీ లోగా 109వ తపాలా అదాలత్, డబ్ల్యు. నాగాధిత్య కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయం, విశాఖపట్టణం-530017 అనే చిరునామాకు పంపించాలని సూచించారు.

ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ తో ఫ్లిప్కార్ట్ భాగస్వామ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఈ కామర్స్ వేదిక ఫ్లిప్కార్ట్ అవగాహన ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రాసెసింగ్ సొసైటీతో చేసుకుంది. సమర్థ్ కార్యక్రమంలో భాగంగా ఫ్లిప్కార్ట్ ఇండియా మరింతగా వర్చ్యువల్ వాస్తవ కార్యక్రమాలు అందించడం అనుసంధానించబడటంతో పాటుగా నాణ్యత, అవగాహన, ఎఫ్ఎస్ఎస్ఎ వ్యవస్థలో భాగం అయ్యేందుకు అవసరమైన లైసెన్సింగ్ గురించి సైతం తెలుపుతుందని ఫ్లిప్కార్ట్ అధ్యక్షులు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ స్థానిక రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వ్యవసాయ రంగాన్ని మెరుగుపరచడానికి అనుగుణంగా ఉంటుందన్నారు.

సాధికారితనందించడానికి ఫ్లిప్కార్ట్ ఇండియా కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్ ప్రాసెసింగ్ సొసైటీ మా ద్వారా, రైతులకు అవకాశాలను తెరువనున్నామన్నారు. సాంకేతికత ద్వారా మెరుగుపరచనుందని, భాగస్వామ్యం, స్థానిక రైతులకు స్థిరంగా అందించడంతో పాటుగా నాణ్యమైన దిగుబడికి సహాయపడనుందన్నారు. జీవనోపాధి అవకాశాలను సైతం మెరుగుపరచడం ద్వారా నైపుణ్యాలను అందించనుంది'' అన్నారు. సమర్థ్ ప్రోగ్రామ్, వ్యవసాయ డిజిటల్ పరివర్తనను సైతం మెరుగుపరచడంతో పాటుగా సంవత్సరాంతానికి భారతదేశవ్యాప్తంగా ఎఫ్పీఓలతో అనుసంధానించబడిందని, ఆర్థిక యొక్క 450 ఇండియా దేశవ్యాప్తంగా పలు ఎఫ్పీఓలు ఆబీ ఫార్మర్స్, సాయి ఫెడ్, జన జీవన, నిరాలా సహ్యాద్రి తదితరాలు ఉన్నాయని చెప్పారు.

(మొదటి పేజీ తరువాయిలు)

వాడివాడేలా యజ్ఞయాగాదులకు ప్రతిపాదించాం

చర్చించారు. ఆలయ ప్రాంగణంలోని శివాజి గోపురంపై స్వర్ణ కలశ స్థాపన చేయాలన్న సూచనపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే ఇటీవల వెలుగులోకొచ్చిన పంచ మఠాల విషయంలో చేపట్టాల్సిన వైదికపరమైన చర్యలపైనా చర్చించారు. శిథిలమైన నంది విగ్రహాలు, పానమట్టాలను పునః ప్రతిష్ఠించాలని స్వాత్మానందేంద్ర స్వామి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుంభాభిషేకం చేపడితే మానవాళికి మేలు జరుగుతుందని, ఆగమశాస్త్రంలో పొందుపరచిన విధంగా భగవదనుగ్రహం రెట్టింపవుతుందని, ఆలయం పునరుజ్జీవనం అవుతుందని అన్నారు. ఆలయాలపై దాడుల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్షణ విభాగం ఏర్పాటు కావాలని గురువులు స్వరూపానందేంద్ర స్వామి సూచించారని చెప్పారు. కురుక్షేత్రలో నిర్వహించిన లక్ష చండీ మహా యజ్ఞానికి పరిపూర్ణత చేకూరాలని శక్తి స్వరూపమైన ప్రమరాంబికా అమ్మవారిని దర్శించి ప్రార్థించినట్లు వివరించారు.

50 ఏళ్ల వడ్డీ లేని రుణం కింద కేంద్రం నుంచి ఏపీకి రూ.3,796 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయ ఆర్థిక సహాయం అందించడంపై ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానిస్తూ, 'నారు నేడు' కింద ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాలలకు సామాజిక మౌలిక సదుపాయాలపై ఖర్చు చేయడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉదారంగా ఆర్థిక సహాయం చేశారన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య, విద్యా రంగాలలో పెట్టుబడి పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట వేసినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రభుత్వం దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉందని ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. వివిధ పథకాలు మరియు ప్రాజెక్టుల కింద రాష్ట్రానికి కేంద్రం సహాయం చేయడం వల్లనే ఆంధ్రప్రదేశ్‌లో కనిపించే అభివృద్ధి అంతా సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్‌కు కేంద్రం నుండి వెయ్యి కోట్లు

దేశీయ వినియోగంతోపాటు, ఎగుమతులకు అవసరమైన మందుల తయారీకి అనువైన వాతావరణ పరిస్థితుల కల్పనే ఈ పథకం ఉద్దేశమని చెప్పారు.

ఈ పథకం మార్గదర్శకాలను అనుసరించి బల్క్ డ్రగ్ పార్క్‌లో ఏర్పాటయ్యే ఫార్మా పరిశ్రమలకు ఫార్వర్డ్, బాక్‌వార్డ్ లింకేజీతో మద్దతుతో కనెక్టివిటీని కల్పించే అవకాశాల ప్రాతిపదికపైనే వాటిని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలో నిర్ణయం జరిగిందని మంత్రి తెలిపారు.

కర్నూలు కేన్సర్ ఆస్పత్రికి రూ. 72 కోట్లు

కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం 120 కోట్ల రూపాలతో ఏర్పాటు చేస్తున్న కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ కోసం కేంద్రం తన వాటా కింద 72 కోట్ల రూపాయలు భరిస్తున్నట్లు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మంగళవారం రాజ్యసభకు తెలిపారు. శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కేన్సర్ చికిత్స కోసం దేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు, 20 రెజిషియరీ కేర్ కేన్సర్ సెంటర్లు నెలకొల్పాలన్న నిర్ణయంలో భాగంగానే కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర స్థాయి కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు అమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు కోసం కర్నూలు మెడికల్ కాలేజీకి ఇప్పటి వరకు 54 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. అలాగే మంగళగిరి ఎయిమ్సులో కేన్సర్ చికిత్సలో భాగంగా సర్జికల్ ఆంకాలజీ, రేడియో థెరపీ సేవలను 2021లోనే ప్రారంభించగా ఎయిమ్స్‌లోని మెడికల్, సర్జికల్ స్పెషలిస్టులు అందరూ కేన్సర్‌కు చికిత్స అందిస్తున్నారని మంత్రి

వినియోగం లేని కేబుల్స్, ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించండి

ఎం. దామోదర్ రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్, డిసిపి పద్మజ, ఎసిపి రఘునాథ రావు, డి.ఇ. వంశి, తదితర అధికారులు పాల్గొన్నారు.

విశాఖ వేదికగా ఈ నెల 28 నుంచి 30 వరకు జి-20 వేడుకలు నిర్వహిస్తున్నట్లు

ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదే సమయంలో సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ తదితర అంశాలపై దృష్టి సారిస్తామన్నారు.

జి.వి.ఎం .సి మున్సిపల్ కమిషనర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది నుండి 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నగరంలో జరుగుతున్నందున ఈ నెల 22 నాటికి నగర సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుందని ఇందుకోసం సుమారు 100 కోట్ల వరకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అదనంగా బీచ్ పార్కులను అభివృద్ధి చేయడం, రోడ్లు వేయడం, మొక్కలు నాటడం తదితర నగర సుందరీకరణ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామన్నారు.

అనంతరం జి-20 సదస్సుకు సంబంధించి టీ షర్టులను విడుదల చేసారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 15-03-2023

కడుపు నింపే దేవాలయ నిర్మాత!

ఆ నవయువకుడు తనది కాని దేశంలో ఉద్యోగం చేయడానికి కడుపు చేతిలో పట్టుకుని వచ్చాడు.

కావేరి, గోదావరి నదుల దగ్గర ఉద్యోగం చేశాడు. ధవళేశ్వరంలో ఉద్యోగ నిమిత్తం కాపురం ఉన్నాడు.

ఓసారి ఆతని ఇంటిలో పనిచేసే ఆమె ఓ పదిరోజులు పనిలోకి రాలేదు. పదకొండో రోజున పనిలోకి వచ్చిన పనిమనిషిని ఆతని భార్య నిలదీసింది 'పనిలోకి ఇన్ని రోజులనుంచి ఎందుకు రాలేదని?'

అంతే...ఆ పనిమనిషి భోరున ఏడవడం మొదలుపెట్టింది. ఆ దొరసాని పనిమనిషిని ఓదార్చి వివరం కనుక్కుంది. ఆరోజులలో గోదారి సీమ అంతా కరువు కాటకాలతో తల్లడిల్లిపోతోంది. కడుపుకింత అన్నం కూడ లేదు. గోదారి ఒండ్రు మట్టిని కూసింత గంజిలో కలుపుకుని అదే అమృతంగా ఇంటిల్లిపాదీ రోజూ తాగి కడుపు నింపుకునే వారు. బతుకు కొనసాగించేవారు.

అలాంటి వేళలో ఎవరో కాస్త కలిగిన మహానుభావులు ఆ పనిమనిషి సంతానమైన ఆడపిల్లను కొనుగోలు చేసేందుకు వచ్చారు. ఆతల్లి ముందు- వెనుకలాలోచించుకుండా తన సంతానాన్ని అమ్మేసింది! డబ్బుకోసం కాదు!!

తనెలాగూ తన బిడ్డను పోషించలేదు. కాస్త కలిగిన చోట పడితే కనీసం అదన్నా బతుకుతుందని! ఆ చేతిలో పడ్డ కాసులతో మిగతా కుటుంబం కాలం వెళ్ళదీయచ్చునని! అమ్మడమంటే అమ్మేసింది కాని అమ్మ మనసును గట్టిపరుచుకోవడానికి సమయం పట్టింది. అందుకే పనిలోకి రాలేకపోయింది. ఇదంతా దొరసానికి భోరున విన్నవించుకుంది.

ఆతర్వాత ఆ దొరసానికి రెండు రాత్రుళ్ళు కంటికి నిద్ర లేదు.. నోటికి ముద్ద పోలేదు. భర్తేమో ఊళ్ళో లేడు.

భర్త రాగానే ఈ విషయాన్నంతటినీ వివరించింది. "మీరు ఇంజనీర్ కదా...

ఇంతటి గోదావరి మహానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజానీకాన్ని ఇలాంటి దుర్గతి నుండి తప్పించలేరా...."అని నిలదీసింది.

ఆ దొర గారు అప్పుడు ఆలోచించారు.

ఏదో ఒకటి చెయ్యాలనుకున్నాడు. గోదారి నీళ్ళను బీడు భూములలోనికి ప్రవహింప చేయాలనుకున్నాడు. పంటలు పండించి అందరి కడుపు నింపాలనుకున్నాడు.!!!

వెంటనే ప్రభుత్వానికి మహజరు పంపాడు. ఎన్నో తిప్పలు పడి విదేశీ ప్రభుత్వాన్ని ఒప్పించాడు.

కాని ఇప్పుడొచ్చింది అసలు సమస్య!!

మహోధృతంగా ఉత్తుంగ తరంగంగా ప్రవహించే గోదావరి నదికి తాను అడ్డుకట్ట వేయగలడా!

దైవప్రేరేపణ కాకుండే అసలు తనకా ఆలోచన ఎందుకు వచ్చింది? అని తర్కించుకున్నాడు.

వెంటనే ఓ మెరుపు మెరిసింది.

తాను కావేరీ నది పరీవాహాన్ని అధ్యయనం చేసినప్పుడు ఆనదిపై 900 సంవత్సరాల క్రితమే రాజరాజ చోళుడు ఇసుకతో ఆనకట్టను నిర్మించిన ఘట్టం గుర్తుకొచ్చింది. తాను మాత్రం అవిధంగా ఎందుకు చేయకూడదు?అనుకుని తన మిత్రుడు అయిన

'పీరం పీజెన్న'ను వెంటబెట్టుకుని రంగంలోకి దిగిపోయాడు. గోదావరి సీమ అణువణువూ గాలించేశాడు. గోదారమ్మ పాయలుగా చీలుతున్న ధవళేశ్వరం, ర్యాలి గ్రామాల మధ్యన ఆనకట్ట కట్టేడు.

కోట్లాది మంది కడుపులు నింపాడు. శతాబ్దాలకు,సహస్రాబ్దాలకు సరిపడే సంపద కూర్చి పెట్టేడు!

ఆ దొర గారే సర్.ఆర్థర్.కాటన్. అంత కష్టపడ్డందుకు ఆయనకు కలిగిన ఫలితం.

ఆయన ఆనకట్ట పనిమీద దూరంగా ఉన్నప్పుడు ఆయన ముద్దుల కూతురు ఆయన లేకుండానే తుది శ్వాస విడిచింది..!

ఆ పాప సమాధి ధవళేశ్వరంలో ఉంది.

ఆనకట్ట కట్టిన తరువాత దాని పర్యవేక్షణలో కోనసీమలో తిరుగుతుండగా ఓ అగ్రహారంలో ఓ ఉదయాస్త ఓ పండితుడు "కాటన్ మహాశయం తన్నమమ" అంటూ సూర్యభగవానునికి అర్ఘ్యమిస్తుండగా చూశాడు.

వెంటనే డాఫేదారుని అలా ఎందుకంటున్నాడో కనుక్కు రమ్మని పంపేడు.

"ఇక్కడ ఇంత గోదారి ఉన్నా మాకు మన్నేగాని అన్నమేనాయా లేదు. కాటన్ దొరగారి పుణ్యమా అని మాకందరకూ అన్నపానాలకు,సిరిసంపదలకూ లోటులేకుండా బ్రతుకు గడిచిపోతోంది. ఆయనే మా ప్రత్యక్ష దైవం! అందుకే మా సూర్యునితో పాటుగా ఆయనకూ అర్ఘ్యమిస్తున్నాను" అని అన్నాడట ఆ ఘనాపాటి.

"ఇంతకన్నా నాకింకేం కావాలి"

అని తన జీవితచరిత్ర లో వ్రాసుకున్న సర్.ఆర్థర్ కాటన్.

ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ జిల్లాఅధికారులు పూర్తిగా విఫలం చెందారని తెలుగుదేశం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజి శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో 37 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని దానికి తగిన విధంగా పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లు చేయక పోవడం వల్ల అనేకమంది పోలింగ్ స్టేషన్ వద్ద గంటల తరబడి వేచి చూసి వెళ్లిపోయారని, తమ ఓటు హక్కును వినియోగించుకోలేక పోయారని నాగ జగదీష్ మండిపడ్డారు. అతి పెద్ద బ్యాలెట్ అవడం వల్ల మడతలు పెట్టి ఇవ్వడానికి దాన్ని ఓటర్ తీసుకొని బూత్ లోకివెళ్లి బ్యాలెట్ ని విప్పి తమ అభ్యర్థులకు ఓటు వేసే సమయం ఎక్కువ తీసుకోవడం వల్ల జాప్యం జరిగి జిల్లా మొత్తం మీద వేల సంఖ్యలో ఓటర్లు తిరిగి వెళ్లిపోయారని కనీస సౌకర్యాలు త్రాగునీరు కూడా ఏర్పాటు చేయలేదని రాత్రి 7 గంటల సమయం వరకు కూడా కేవలం మూడు గంటల సమయం ఓటర్ల చీకట్లోనే నిలిచిన ఉన్నారని దీనికి అధికారులు పర్యవేక్షణ లేకపోవడం ఓటర్లను ఇబ్బందులకు గురి చేశారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. వైసీపీకి అనుకూలంగా ఓటర్ల నమోదు దగ్గర నుండి పోలింగ్ ముగిసే వరకు యంత్రాంగం ప్రభుత్వాన్ని కనుసన్నలలోనే నడుచుకున్నారని, ఇక జిల్లాకు సంబంధం లేని వారిని బయటికి పంపవలసిన పోలీసులు ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ వై వి సుబ్బారెడ్డిని విశాఖపట్నంలోనే ఉంచి అదే చిత్తూరు జిల్లాలో యువగళం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని చిత్తూరు జిల్లా వదిలి వెళ్లాలని రెవెన్యూ అధికారులు నోటీస్ జారీ చేసి వదిలి వెళ్ళే వరకు కాపలాకాశారని అదే పోలీసు యంత్రాంగం సుబ్బారెడ్డికి బందోబస్తుగా ఉన్నారని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఇక ఎన్నికల్లో సచివాలయంసిబ్బందిని, వాలంటీర్లను వినియోగించుకొని ఓటుకి 1000 నుండి 5000 వరకు వెండి కాయిన్స్ విచ్చలవిడిగా పంపిణీ చేశారని ప్రజాస్వామ్యంగా భవిష్యత్తులో ఎన్నికల నజావుగా సాగవని దీనికి వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పంచాయతీ ఎన్నికల దగ్గర నుండి అన్ని ఎన్నికలకు అధికార దుర్వినియోగం దొంగ ఓట్ల నమోద దౌర్జన్యాలు గుండాయిజం రౌడీయిజం చేసి ప్రతిపక్ష పార్టీలను నామినేషన్ వేయకుండా ఏకగ్రీవాలు చేసుకున్న వైనం చూసామని, దానికి అలవాటు పడిన వైసీపీ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని ఎన్నికల్లో ఇదే పంధా అనుసరిస్తుందని, దీన్ని తిప్పి కొట్టే ప్రయత్నం అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల కమిషన్ పై పోరాటం చేయాలని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్త పరిచారు

ఘనంగా శ్రీశ్రీ పరదేశిమాంబ పండుగ

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం భరణికం గ్రామ ఆరాధ్య దేవత శ్రీ శ్రీ పరదేశిమాంబ అమ్మవారి పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ దంపతులు అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము 5 గంటల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు ఉచిత ప్రసాదాలు, మంచినీళ్లు, మజ్జిగ అందజేశారు. సాయంత్రం సాంస్కృతి కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సొంత తమ్ముడు పై అన్న హత్యయత్నం

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మెడివాడ శివారు అయినా అప్పలమ్మపాలెం గ్రామం లో సొంత తమ్ముడు పై అన్న ట్రాక్టర్ తో హత్య యత్నం చేసాడు. బాధితుడు మడకా సింహాద్రి నాయుడు రావికమతం ఎస్ఐ ఉమా మహేశ్వర రావు అందించిన కథనం మేరకు అప్పలమ్మ పాలెం గ్రామం కీ చెందిన మడకా భూ రాజులు, దాలమ్మ దంపతుల కు ఇద్దరు కుమారులు వెంకట రమణ, సింహాద్రి నాయుడు, కుమార్తె ఉన్నారు. తల్లి దండ్రుల దగ్గర నుండి వచ్చిన ఆస్తి పంపకాలు విషయం లో ఆస్తదమ్ముల మధ్య రెండేళ్లు గా గొడవలు జరుగుతున్నాయి. వెంకట రమణ ఉమ్మడి గా ఉన్న భూమి పంచకపోవడం పై సింహాద్రి నాయుడు ఇదివరకే రెండు సార్లు తహసీల్దార్ కార్యాలయం లో పిర్యాదు చేశాడు. పెద్దలు సమక్రంలో పలమార్లు పంచాయతీ జరిగిన సమస్య పరిష్కారం కాలేదు. సింహాద్రి నాయుడు బైక్ పై ఇంటి నుండి మెడివాడ వెళుతుండగా నూకాలమ్మ గుడి దగ్గర కీ రాగానే వెంకట రమణ వెనుక నుండి ట్రాక్టర్ తో తొక్కింది హతమార్చేందుకు యత్నించాడు. సింహాద్రి నాయుడు ఎగిరి గొయ్యిలో పడటం తో కుడి చెయ్య విరిగి తీవ్ర గాయాలుతో బయట పడ్డాడు. ట్రాక్టర్ తో డి కొట్టిన ప్రమాదం నుండి తప్పించుకోవడం తో పక్కనే ఉన్న ఇటుక బెడ్డ తో కొట్టి చంపెందుకు ప్రయత్నం చేసాడు. ట్రాక్టర్ ముందు చక్రాల్లో బైక్ చిక్కు కొని నుజ్జయ్యింది. స్థానికులు రావడం తో వెంకట రమణ ట్రాక్టర్ వదిలి పరారయ్యాడు.

నూకంబికా అమ్మవారి గరగ ఊరేగింపు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో వెంపేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి గరగ తీసే కార్యక్రమం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగింది.ఈ నెల 21 తారీకు మంగళవారం రోజు గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారి పండగ జరగనుంది. కావున వారం రోజులు ముందు గా గరగ తీసే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . ఈ కార్యక్రమం కీ గ్రామ సర్పంచ్ కోన లోవ రాజు, ఉప సర్పంచ్ పందల దేవా, శీలం శంకరావు, కేదారి సెట్టి గున్నజి, ఎంపీటీసీ లు కుంచ శంకరావు, శీలం దొరబాబు, పలువురు గ్రామ నాయకులు పాలుగొన్నారు.

ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో చోడవరం ఎమ్మెల్యే ఓటు గల్లంతు

చోడవరం / రావికమతం, (విశాఖ సమాచారమ్): చోడవరం ఎమ్మెల్యే,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ కీ ఎమ్మెల్సీ ఎలక్షన్ లో చుక్క ఎదురయ్యింది. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల కీ ఓటు వేసే అవకాశం ఉంది. అయితే చోడవరం నియోజకవర్గం శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ పోలింగ్ కేంద్రం లో తమ ఓటు వినియోగించటానికి వెళ్లగా తన ఓటు తో సహా కుటుంబ సభ్యులు 13 మంది ఓట్లు గల్లంతు అవడం తో షాక్ తిన్నారు.అధికార పార్టీ నేతలు కె ఇలాగ జరిగితే మిగిలిన మామూలు ప్రజలు ఏమి అవుతారు అని ఆరోపణలు వేళ్ళు వెత్తుతున్నాయి. దీనిపై ధర్మ శ్రీ మాట్లాడుతూ సమంధిత అధికారులు కు పిర్యాదు చేయటం జరిగిందని విచారణ జరిపిస్తారని తెలిపారు.

ఈ నెల 15, 16, 17 తేదీలలోదివ్యాంగ విద్యార్థులకుఉపకరణాలవైద్య గుర్తింపు శిబిరాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ , అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా 24 మండలాల్లో వున్న 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులకు ఉచితముగా ఉపకరణములు (వీల్ చైర్లు, ట్రై సైకిల్స్, సిపి చైర్లు, వినికిడి యంత్రాలు, బ్రెయిలీ కిట్స్) అందజేసేందుకు ఈనెల 15, 16, 17 తేదీల్లో డివిజన్ల వారీగా ఉపకరణముల వైద్య గుర్తింపు నిర్ధారణ శిబిరాలనుఅనకాపల్లి, చోడవరం నర్సీపట్నం ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి మరియు ఎస్ఎస్ఎసియో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ కో - ఆర్డినేటర్ ఎం .వెంకట లక్ష్మమ్మ తెలియజేసారు. 15 వ తేదీన జి.వి.ఎం.సి ప్రైమరీ స్కూల్, పుడ్ పేట,అనకాపల్లి ఈ కార్యక్రమానికి హాజరవ్వాల్సిన మండలాలు అనకాపల్లి, పరవాడ,మునగపాక, కసింకోట, అచ్చుతాపురం, ఎలమంచిలి, రాంబిల్లి, ఎస్. రాయవరం, పాయకరావుపేట, నక్కపల్లి,లో నిర్వహిస్తారు . 16మెడికల్ అసెస్మెంట్ క్యాంపు జరుగు ప్రాంతం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, చోడవరంలో కార్యక్రమానికి హాజరవ్వాల్సిన మండలాలు - చోడవరం , దేవరపల్లి, సబ్బవరం, చీడికాడ, బుచ్చయ్యపేట, వి.మాడుగుల, కె. కోటపాడు. ఆలాగే 17వ గుర్తింపు నిర్ధారణ శిబ గుర్తింపు నిర్ధారణ శిబిరం - జిల్లా పరిషత్ హై స్కూల్ - మెయిన్ స్కూల్, నర్సీపట్నం ఈ కార్యక్రమానికి హాజరవ్వాల్సిన మండలాలు - నర్సీపట్నం, రోలుగుంట రావికమతం, కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ. నిర్వహింపబడతాయని ఆమె తెలిపారు.

కావున 24 మండలాల్లో గల ఉచిత ఉపకరణములు పొందుటకు అవసరమైన 18 సంవత్సరాల లోపు గల దివ్యాంగ విద్యార్థులందరూ ఈ గుర్తింపు నిర్ధారణ శిబిరానికి సంబంధిత ధ్రువపత్రాలతో (సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, రెండు ఫోటోలు) హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆలాగే 24 మండలాల్లో గల ప్రత్యేక ఉపాధ్యాయులందరు మీ మండలాల్లో గల ఉపకరణములు అవసరమైన దివ్యాంగ విద్యార్థులను వారి యొక్క ధ్రువపత్రాలను తీసుకొని తప్పనిసరిగా హాజరు అవ్వాలని తెలిపారు.

శ్రీ నూకాంబిక అమ్మవారి ఊరేగింపు కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి దాడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవంలో భాగంగా శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారల సేవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 శుక్రవారం అమ్మవారి ఊరేగింపు మహోత్సవం ఘనంగా జరుగుతుందని మాలదారుల సేవా సంఘం వ్యవస్థాపకులు పాలిమేర శ్రీను తెలియజేశారు. మంగళవారం మాజీ మంత్రి, రాష్ట్ర వైసీపీ పార్టీ దాడి వీరభద్రరావు మంగళవారం ఆయన నివాసంలో ఊరేగింపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. శతకం పట్టు కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ,గవర కార్పొరేషన్ డైరెక్టర్ శింపర శెట్టి బాబి, మల్ల గణేష్ సూరిశెట్టి శ్రీను కొలపర్తి శ్రీను సూరిశెట్టి హృదయ్, అక్కయ్ రాజు , పవన్ కృపాసాగర్ కొండ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం గా జరిగింది. మండలం మొత్తం 1298 ఓట్లు కీ ఒకటే పోలింగే కేంద్రం ఏర్పాటు చేయడం తో ఓటర్లు ఆందోళన చేసారు. పోలింగ్ కేంద్రం వద్ద టెంట్ లేకపోవడం తో మండు టెండలో నిలబడ వలసి వచ్చింది.12సమయం లో తహసీల్దార్ మహేశ్వర రావు కీ ఓటర్లు సమాచారం ఇవ్వడం తో టెంట్ సౌకర్యం కలిపించారు. పోలింగ్ నిర్మిత సమయం కీ 739 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. మిగిలిన 352 మంది ఓటర్ లైన్ లో ఉండటం తో వారికి స్లిప్ లు అందజేశారు. పోలింగ్ పూర్తి అయ్యే సరికి రాత్రి 9 గంటల అవుతుందని ముందుగా జనరేటర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవంచనియ సంఘటన జరగకుండా కొత్తకోట సిఐ ఇలియాస్ మహ్మద్, కొత్తకోట ఎస్ఐ విభూష రావు, రావికమతం ఎస్ఐ ఉమా మహేశ్వరావు ప్రత్యేక గస్తి ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ, టిడిపి మాజీ ఎమ్మెల్యే కేఎస్ ఎన్ ఎస్ రాజు, మాజీ మంత్రి అయ్యన పాత్రుడు, పర్యవేక్షించారు.

ఘనంగా రుక్మిణి శ్రీకృష్ణుల ఊరేగింపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీపంచాయతన దేవస్థానం నందు వెలిసిన శ్రీకృష్ణ మందిరం లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే" హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" అను నామ సప్తాహం గురువర్యులు. కొట్ల కనకరాజు ఆధ్వర్యంలో సోమవారానికి 100రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆలయంలో రుక్మిణి,శ్రీకృష్ణ లకు అభిషేకములు, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రుక్మిణీ శ్రీకృష్ణ విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా ఊరేంగిపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణజి, కోశాధికారి కర్రి శివ సూర్య నారాయణ, శ్రీ గౌరీ గీత మహిళా సంఘం ప్రెసిడెంట్ వేగి సత్యవతి, కార్యదర్శి ఆడారి లక్ష్మి, కోశాధికారి మళ్ల అప్పయమ్మ, కన్వీనర్ కొణతాల శివకుమార్, గౌరవ అధ్యక్షురాలు కొణతాల జోగారావమ్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ: గవర్నర్ నజీర్

అమరావతి: అర్హులైన లబ్ధిదారులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో అనూహ్య ప్రగతి సాధిస్తున్నామని చెప్పారు. ప్రతి ఏటా 11.43 శాతం గ్రోత్ రేటును సాధించామని, ఆర్థికాభివృద్ధిలో ఏపీ ముందంజలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా తొలిసారి గవర్నర్ ప్రసంగించారు.

అవసరానికి తావులేకుండా

తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నవరత్నాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అవసరానికి తావులేకుండా అర్హులందరికీ నేరుగా లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నాలుగేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నామన్నారు. వినూత్నంగా వాలంటీర్ వ్యవస్థ అమలు చేస్తున్నామని తెలిపారు.

పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం

'GSDP'లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నాం. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నాం. DBT ద్వారా నేరుగా లబ్ధిదారులకే నగదు. మధ్యాహ్న భోజన పథకంలో మార్పులు చేసి పౌష్టికాహారం అందిస్తున్నాం. రూ. 3,669 కోట్లతో పాఠశాలలను ఆధునికరిస్తున్నాం. ఏపీలో తలసరి ఆదాయం రూ. 2.19 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలోని యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెచ్చాం.

విద్యా సంస్కరణలు

అమ్మ ఒడి ద్వారా 80 లక్షల మంది పిల్లలకు ఆర్థిక సాయం. 44.49 లక్షల మంది తల్లులకు రూ.19, 617.60 కోట్లు ఆర్థిక సాయం. విద్యా సంస్కరణలో కీలక అంశంగా డిజిటల్ లెర్నింగ్. విద్యార్థులకు రూ. 690 కోట్ల విలువైన 5.20 లక్షల ట్యాబ్‌ల పంపిణీ. జగనన్న విద్యాకానుక కింద ద్విభాషా పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్ ల్యాబ్‌లు. 2020-21 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశ సంస్కరణలు అమలు. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల రీడిజైన్.

మండలంలో కనీసం 2 జూ.. కళాశాలలు

ఆర్థికభారం లేకుండా ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం 2 జూనియర్ కళాశాలల ఏర్పాటు. జగనన్న గోరుముద్దతో ఇప్పటి వరకు. రూ.3,239 కోట్లు ఖర్చుతో 43.26 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి. జగనన్న విద్యా దీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్. జగనన్న విద్యాదీవెన కింద 24.75 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 9,249 కోట్లు చెల్లించాం. హాస్టల్, మెస్ ఛార్జీల కోసం..రూ. 20 వేలు చెల్లిస్తున్నాం. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు 3,366 కోట్లు పంపిణీ చేశాం.

ఒంగోలులో ఆంధ్రకేసరి యూనివర్సిటీ

కడపలో డా. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజ ఏర్పాటు చేశాం. విజయనగరంలో జెఎన్టీయూ-గురజాడ, ఒంగోలులో ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. కర్నూలులో కన్జర్వేషన్ యూనివర్సిటీ. ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఏర్పాటు. వైద్యశాఖ ద్వారా 1.4 కోట్ల హెల్త్ కార్డులు. సీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉండేలా చర్యలు.

రూ. 971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం

వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు. మహిళ పేరిట 30.65 లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ. ప్రతి నెల ఒకటో తేదీన వైఎస్సార్ పింఛన్ కానుక. ప్రతి నెల 64.45 లక్షల మందికి రూ. 66,823.79 కోట్లు పెన్షన్ల పంపిణీ. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు. 81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ. రూ. 971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు. జగనన్న చేదోడు ద్వారా 3.36 లక్షల మందికి రూ.927,49 కోట్లు పంపిణీ.

ప్రజల ఇంటి వద్దకే ఫ్యామిలీ డాక్టర్. జగనన్న తోడు పథకం కింద సున్నా వడ్డీకే 15.31 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 2,470.3 కోట్లు పంపిణీ చేశాం. వైఎస్సార్ వాహనమిత్ర కింద 2.74 లక్షల మందికి రూ. 1,041 కోట్లు. వైఎస్సార్ చేయూత కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 3 విడతల్లో రూ. 14,129 కోట్ల పంపిణీ. 78.74 లక్షల మంది ఎస్‌హెచ్‌జి మహిళలకు రెండు విడతలుగా రూ. 12,758 కోట్లు విడుదల.

రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పొరేషన్లు

స్థానిక సంస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు. నామినేట్ పనుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు. మహిళ భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించాం. ఆపదలో ఉన్న మహిళ వద్దకు నిమిషాల్లో పోలీసులు. రాష్ట్రంలో 56 ?కొత్త బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సీఎం పోస్టులు. ఎస్సీల కోసం 3, ఎస్టీల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు. 137 కార్పొరేషన్ చైర్మన్ పోస్టుల్లో 58 శాతం పోస్టులను ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఇచ్చాం. 15.14 లక్షల ఎస్సీ, 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.

స్వచ్ఛసర్వేక్షణ్‌లో ఏపీ ముందంజ

వ్యర్థరహిత, చెత్త రహిత గ్రామాలే లక్ష్యంగా ఏపీ ముందుకెళ్తోంది. స్వచ్ఛసర్వేక్షణ్‌లో ఏపీ ముందంజలో ఉంది. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా ఏపీకి భారీకి పెట్టుబడులు. గుడ్ల ఉత్పత్తిలో దేశంలోనే ఏపీ ప్రథమస్థానంలో ఉంది. మాంసం ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో ఉంది. పాల ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. ప్రతి గ్రామ సచివాలయంలో అర్బన్లో సెంటర్లు ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తన ప్రసంగంలో తెలిపారు.

చిన్నారుల ఆరోగ్యరక్షణకు అల్బెండజోల్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా బాలబాలికల్లో రక్తహీనత లోపాన్ని అధిగమించొచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం కాకినాడ ఆనంద భారతి మున్సిపల్ హైస్కూల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 50వ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్థ్య కార్యక్రమం కింద ఏటా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా బాలబాలికల్లో రక్తహీనత లోపాన్ని అధిగమించొచ్చని.. ఒకటి నుంచి రెండేళ్ల పిల్లలకు అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాలు వయసు కలిగిన వారికి పూర్తి మాత్ర భోజనం చేసిన తర్వాత వేసుకోవాలని వివరించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా నేడు జిల్లా అంతటా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని, జిల్లాలో సుమారుగా 4.62 లక్షల మంది చిన్నారులకు మాత్రలు అందించనున్నట్లు వెల్లడించారు. మిగిలిపోయిన వారికి ఈ నెల 18న మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మాత్రలు ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని జేసీ ఇలక్కియ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఆర్.రమేష్, డీఐవో డా. ఐ.ప్రభాకర్, రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్థ్య కార్యక్రమం సమన్వయ కర్త డా. కె సత్యనారాయణ, డిప్యూటీ డీఈవో అరిజే డేనియల్‌రాజు, ఎంహెచ్‌వో డా. కె.ప్రథ్వీచరణ్, ఇతర వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డెమో సీహెచ్ఎస్ఎస్‌పీడీ ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ల తర్వాత తెరుచుకోనున్న చైనా సరిహద్దులు

బీజింగ్: కొవిడ్ నుంచి ఈ మధ్యనే కోలుకున్న చైనా సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారి తన సరిహద్దులను తెరవనుంది. పర్యాటకులను మునుపటిలా దేశంలోకి అనుమతించనుంది. బుధవారం నుంచి అన్ని రకాల వీసాలను పునరుద్ధరించనుంది. కొవిడ్ కారణంగా దాదాపు మూడేళ్ల పాటు చైనా తన సరిహద్దులను మూసేసింది. దీంతో వృద్ధి నెమ్మదించింది. పర్యాటకం నుంచి వచ్చే ఆదాయం సైతం పడిపోయింది. ఈ నేపథ్యంలో పర్యాటక రంగాన్ని గాడిన పెట్టేందుకు మూడేళ్ల తర్వాత సరిహద్దులు తెరవేందుకు చైనా నిర్ణయించింది.

కొవిడ్‌పై విజయం సాధించామని ఇటీవల చైనా ప్రకటించింది. ఈ నేపథ్యంలో పర్యాటకులకు బుధవారం నుంచి అనుమతిస్తామని చైనా మంగళవారం ప్రకటించింది. వీసాలు అవసరం ఉన్న వారితో పాటు హాంకాంగ్, మకావు, హైనన్ ఐల్యాండ్ నుంచి వీసా అవసరం లేని టూరిస్టులను సైతం బుధవారం నుంచి దేశంలోకి అనుమతించనున్నట్లు తెలిపింది. 2020 మార్చి 28కు ముందు విదేశీయులకు జారీ చేసిన వీసాలు చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. అయితే, కొవిడ్ వ్యాక్సినేషన్ సర్టిఫికెట్, కొవిడ్ పాజిటివ్/నెగటివ్ సర్టిఫికెట్ వంటివి అవసరమా లేదా? అనేది మాత్రం చైనా పేర్కొనలేదు.

కొవిడ్ కట్టడికి దేశమంతటా కఠిన జీరో-కొవిడ్ పాలసీని చైనా అనుసరించింది. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది. పైగా ప్రజల నుంచి తీవ్రంగా వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆ పాలసీకి చరమగీతం పాడింది. అదే సమయంలో కొవిడ్ కేసులు భారీ స్థాయిలో రావడంతో ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇటీవలే కొవిడ్‌పై విజయం సాధించినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పర్యాటకులకు ఆహ్వానించి ఆర్థికవ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు సరిహద్దులను తెరవాలని చైనా నిర్ణయించింది.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ, పీఎన్‌డీటీ) చట్టం పటిష్ట అమలుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో చట్టం అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితరాలకు సంబంధించిన అంశాలను అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. కాకినాడ జిల్లాలో 2022, ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల్లో 84 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించినట్లు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ డివిజన్ స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, పోలీస్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ తనిఖీలు అధికంగా చేపట్టాలని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్ల చిరునామా/మెషీన్ మార్పులు, క్లోజర్ అనుమతులకు సంబంధించిన అరు దరఖాస్తులను సమావేశం ఆమోదించిం తెలిపింది. అదే విధంగా అసిస్టెంట్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) సెంటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒక దరఖాస్తును సమావేశం ఆమోదించింది. సమావేశంలో జిల్లాలో మాతృ, శిశు మరణాలపైనా జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. మాతృ, శిశు మరణాలు సంభవించకుండా ప్రతి దశలోనూ వైద్య, ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లాలో గత అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో చోటుచేసుకున్న మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇలాంటి మరణాలు చోటుచేసుకోకుండా భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసి, అమలుచేయాలని స్పష్టం చేశారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఫీవర్ సర్వేలను పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఆర్.రమేష్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీసీహెచ్ఎస్ డా. పీబీ విష్ణువర్ధిని, డీఐవో డా. ఐ.ప్రభాకర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. డి.హేమలతాదేవి, డీఎన్‌పీ ఎస్.రాంబాబు, డెమో సీహెచ్ఎస్ఎస్‌పీడీ ప్రసాదరాజు తదితరులు హాజరయ్యారు.

కర్నూలు కేన్సర్ ఆస్పత్రికి 72 కోట్లు

న్యూఢిల్లీ: కర్నూలు మెడికల్ కాలేజిలో రాష్ట్ర ప్రభుత్వం 120 కోట్ల రూపాలతో ఏర్పాటు చేస్తున్న కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ కోసం కేంద్రం తన వాటా కింద 72 కోట్ల రూపాయలు భరిస్తున్నట్లు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మంగళవారం రాజ్యసభకు తెలిపారు. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కేన్సర్ చికిత్స కోసం దేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు, 20 టెరిషియరీ కేర్ కేన్సర్ సెంటర్లు నెలకొల్పాలన్న నిర్ణయం లో భాగంగానే కర్నూలు మెడికల్ కాలేజ లో రాష్ట్ర స్థాయి కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు కోసం కర్నూలు మెడికల్ కాలేజికి ఇప్పటి వరకు 54 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. అలాగే మంగళగిరి ఎయిమ్స్ లో కేన్సర్ చికిత్సలో భాగంగా సర్జికల్ అంకాలజి, రేడియో థెరపీ సేవలను 2021లోనే ప్రారంభించగా ఎయిమ్స్‌లోని మెడికల్, సర్జికల్ స్పెషలిస్టులు అం దరూ కేన్సర్‌కు చికిత్స అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

Flu Alert H3N2 ఇన్‌ఫ్లూయెంజా



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.

ఇన్‌ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు
- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు

తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- హ్యాండ్‌వాష్
- ఫేస్‌మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.

చేయకూడనివి
- షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్ డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్: 9705432038, 7000164898, 8885834586

ఆల్బండెజోల్ మాత్రలతో నులిపురుగులు నివారణ

పార్వతీపురం/పీరఘట్టం, (విశాఖ సమాచారమ్): మండలంలో పీరఘట్టం, నడుకూరు లలో డీ వార్మింగ్ కార్యక్రమాన్ని(నులిపురుగులు నివారణ కార్యక్రమం) పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పర్యవేక్షణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమ అవశ్యకతను విద్యార్థులకు,పిల్లలకు వివరించారు. అనంతరం ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు మాత్రలో సగం పొడిచేసి నీటిలో కలిపి, అదేవిధంగా 2 నుండి 19 సం. పిల్లలు , విద్యార్థులకు ఒక మాత్ర నమిలి మ్రింగించడం జరుగుచున్నదని అన్నారు.

చేతులు పరిశుభ్రత పై అవగాహన కల్పించి, విద్యార్థులచే హ్యాండ్ వాష్ పద్ధతులను చేయించారు. నులిపురుగులు వల్ల రక్త హీనత, ఉదర సంబంధ సమస్యలు, పౌష్టికాహారం లోప సమస్యలు తలెత్తుతాయని తద్వారా శారీరక ఎదుగుదల సరిగా ఉండదని వీటి నివారణకు ఆల్బెండ జల్ మాత్రలు వేయించడం జరిగిందని డిఐఒ జగన్మోహనరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి. ప్రదీప్, హెచ్ ఎమ్. అన్నాజీరావు , సూపర్ వైజర్ జయగౌడ్ ,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిపై దాడి చేసిన పంది

ఇంట ముందు ఆడుకుంటున్న ఓ బాలుడిపై పంది దాడి చేసింది. మహారాష్ట్రలోని గోండా జిల్లాలో జరిగిన ఈ ఘటన తాలూకు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలుడు తన స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా ఓ పంది అకస్మాత్తుగా అతడిపై దాడి చేసింది. బాలుడి చేతులు, ఉదర భాగంలో పలుమార్లు కరిచింది. అతడు దాన్ని తోలేందుకు ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. భయంతో చిన్నారి పెద్ద పెట్టున కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అప్రమత్తమై పందిని తోలేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఇటీవల కుక్కలు దాడి చేయడంతో ఢిల్లీకి చెందిన అన్న దమ్ములు మృతి చెందారు. మార్చి 10న ఆనంద్ అనే బాలుడు (7) కుక్కల దాడిలో మరణించాడు. ఇది జరిగి 24 గంటలు కూడా గడవక మునుపే బాలుడి తమ్ముడు(5) కూడా కుక్కల దాడికి బలయ్యాడు. మూత్ర విసర్జన కోసం బయటకు వెళ్లిన అతడిపై కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. పిల్లాడు ఎంతకీ రాకపోవడంతో బయటకు వెళ్లి చూసిన కుటుంబసబ్యులకు అతడు రోడ్డుపై విగతజీవిగా కనిపించాడు.

25న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

విజయనగరం: ఇటీవల అనివార్య కారణాల వల్ల వాయిదా పడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయనగరం జిల్లా శాఖ వార్షిక సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి సత్యం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో కమిటీ ప్రెసిడెంట్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందని, దానిలోనే మేనేజింగ్ కమిటీ మెంబర్ల ఎంపిక ప్రక్రియ కూడా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు, ప్యాట్రన్లు, వైస్ ప్యాట్రన్లు, కమిటీ సభ్యులు ఐడీ కార్డులు ధరించి సమావేశానికి హాజరు కావాలని ప్రకటన ద్వారా కోరారు.

వైభవంగా సీతారామకళ్యాణం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో సీతారాలము కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నవమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సీతారాములకు వేదమంత్రాల నడుమ అర్చకులు కన్నులపండువగా కళ్యాణ మహోత్సవం గావించారు. ఈ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్,నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్‌ఫండ్‌పై బాంబు పేల్చిన ఉండవల్లి అరుణ్ కుమార్

అమరావతి: మార్గదర్శి చిట్ ఫండ్స్ ఛైర్మన్ రామోజీ రావుపై ఇటీవలే ఏపీ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ సంస్థ కార్యాలయాలపై విస్తృత దాడులను నిర్వహించిన అనంతరం ఈ మేరకు కేసు పెట్టారు. రిజర్వ్ బ్యాంక్, చిట్ ఫండ్ చట్టాన్ని మార్గదర్శి యాజమాన్యం ఉల్లంఘించినట్లు తేలడంతో కేసు నమోదు చేశారు. ఛైర్మన్ రామోజీ రావు, మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్, ఇతర బ్రాంచ్ మేనేజర్ల పేర్లను ఇందులో పొందుపరిచారు.

ఆధారాలున్నాయ్.. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. మార్గదర్శి చిట్ ఫండ్ యాజమాన్యం- నిబంధనలను ఉల్లంఘించిందనడానికి తన వద్ద ఆధారాలు ఉన్నాయని, వాటిని ఇదివరకే తాను సుప్రీంకోర్టులో సమర్పించానని అన్నారు. మార్గదర్శి సబ్ స్క్రైబర్ల నుంచి సేకరించిన డబ్బులను ఆ సంస్థ యాజమాన్యం.. తమ గ్రూప్ కంపెనీల్లోని ఇతర వ్యాపారాల కోసం వాడుకుందని పునరుద్ఘాటించారు.

ఇవ్వాళ ఆయన విలేకరులతో మాట్లాడారు. సబ్ స్క్రైబర్ల డబ్బులను దారి మళ్లించిందనేది వాస్తవమేనని తేల్చి చెప్పారు. మార్గదర్శి సంస్థలో పని చేసే ఫోర్ మెన్లకు కనీసం చెక్ పవర్ కూడా లేదని గుర్తు చేశారు. సబ్ స్క్రైబర్ల నుంచి సేకరించిన డబ్బులన్ని అప్పటికప్పుడు హైదరాబాద్ లోని మార్గదర్శి హెడ్ ఆఫీస్ కు చేరుతుందని, అక్కడి నుంచి ఇతర గ్రూప్ కంపెనీలకు బదలాయింపు జరుగుతోందని అన్నారు. దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

ఎవరికి కంప్లైంట్ ఇవ్వాళి.. రామోజీ రావు వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం- మార్గదర్శిలో డిపాజిటర్లు, సబ్ స్రైబర్లు దాచుకునే డబ్బేనని ఉండవల్లి అరుణ్ కుమార్ తేల్చి చెప్పారు. ఈ డబ్బులన్నింటినీ దారి మళ్లిస్తోన్నారనడంలో సందేహాలు అక్కర్లేదని వివరించారు. మార్గదర్శి యాజమాన్యంపై తాను కంప్లైంట్ ఇవ్వలని ముందుకు వస్తే- ఎవరికి ఇవ్వాలో తెలియని పరిస్థితి ఉందని, న్యాయవాదులు సైతం ఈ విషయాన్ని అంగీకరించారని అన్నారు.

అర్ఫీఐ సైతం.. మార్గదర్శిలో జరిగింది తప్పేనని, యాజమాన్యం చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించిందంటూ రిజర్వ్ బ్యాంక్ సైతం ధృవీకరించింది ఉండవల్లి పేర్కొన్నారు. కంప్లైంట్ ఇచ్చే యంత్రాంగాన్ని మార్గదర్శి యాజమాన్యం ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆర్బీఐ ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయిందని అన్నారు. చివరికి తాను జోక్యం చేసుకున్నానని వివరించారు. ఏపీ ప్రభుత్వమే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అప్పట్లో ఆర్బీఐ తనకు సూచించిందని ఉండవల్లి పేర్కొన్నారు.

మ్యూచువల్ ఫండ్స్ లో.. అవసరం వచ్చినప్పుడు మన డబ్బులు మనం తీసుకోవడానికి మ్యూరిటీని మార్గదర్శి నిబ్బంది అడుగుతున్నారని ఉండవల్లి అన్నారు. మొత్తం నగదును విత్ డ్రా చేయడానికీ అవకాశం లేదని, ఎంత అవసరం ఉంటే అంతవరకే డబ్బులు రిటర్న్ చేయగలుగుతున్నారని చెప్పారు. సబ్ స్క్రైబర్ల డబ్బు మొత్తాన్ని తీసుకెళ్లి రామోజీ రావు మ్యూచువల్ ఫండ్స్ లో పెడుతున్నాడని, ఇతర వ్యాపారాలకు మళ్లించుకుంటున్నారని పేర్కొన్నారు.

ఏఈ పేపర్ లీక్ కేసులో వెలుగులోకి సంచలన వాస్తవాలు..!

టీఎస్‌పీఎస్సీ ఏఈ పేపర్ లీక్ కేసులో సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. అయితే తాజాగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పేపర్ కూడా లీకైనట్టు ఆరోపణలు రావడంతో ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రవీణ్ కుమార్ అధికారులు సస్పెండ్ చేయగా.. మరో బెటసొర్సింగ్ ఉద్యోగి రాజశేఖర్ రెడ్డిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించారు.

కాగా ఈ కేసుకు సంబంధించి నిందితులను కఠినంగా శిక్షంచాలంటూ ఎన్ఎస్‌యూఐ టీఎస్?పీఎస్సీ ముట్టడికి ప్రయత్నించింది. పోలీసులు వారిని అడ్డుకుని స్టేషన్ కు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వ్యక్తిగత సహాయకుడైన పి.ప్రవీణ్‌కుమార్ ఈ ప్రశ్నపత్రాలనే టీచర్ రేణుక, అమె భర్త లవుడ్యావత్ డాక్యాకు అందించాడు.

హరిశ్చందర్ రావు ఉమ్మడి ఏపీలో హరిశ్చందర్ రావు డీజీపీ ఆఫీస్ లో పని చేస్తుండేవాడు. ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుమారుడు ప్రవీణ్ కుమార్ కు జూనియర్ అసిస్టెంట్ గా నియమించారు. ప్రవీణ్ కుమార్ టీఎస్?పీఎస్సీలో 2017 నుంచి పని చేస్తున్నాడు. మరో నిందితురాలు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన రేణుక గురుకుల పాఠశాలలో హిందీ టీచర్ గా పని చేస్తున్నారు. ఈమె 2018 టీఎస్ పీఎస్సీ నిర్వహించిన పరీక్ష ద్వారా ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.

డీఆర్ఓ ఆమె భర్త లవుడ్యావత్ డాక్యా వికారాబాద్ లో డీఆర్ఓలో పని చేస్తున్నారు. టీఎస్ పీఎస్సీ పరీక్ష సిద్ధమవుతున్న రేణుకు ప్రవీణ్ పరిచయం అయ్యాడు. ఆమె రెగ్యులర్ గా టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వచ్చేది. ఈ క్రమంలోనే రేణుక, డాక్యా పేపర్ లీక్ చేయాలని ప్లాన్ వేశారు. రేణుక ప్రవీణ్ ను పేపర్ లీక్ చేస్తే డబ్బులిస్తామని చెప్పడంతో అందుకు ప్రవీణ్ ఓకే చెప్పాడు. బెట్ సొర్సింగ్ విధానంలో నెట్ వర్క్ అడ్మిన్ గా పని చేస్తున్న రాజశేఖర్ తో పేపర్ లీక్ చేయాలని నిర్ణయించుకున్నాడు.

కాన్ఫిడెన్షియల్ రూమ్ అయితే పరీక్ష పేర్లన్ని కాన్ఫిడెన్షియల్ రూమ్ లోని ఓ కంప్యూటర్లో ఉంటాయి. కంప్యూటర్ నుంచి పేపర్ లీక్ చేయాలంటే పాస్ వర్డ్, యూసర్ ఐడీ కావాలి. ఈ సెక్షన్ కు శంకరలక్ష్మి ఇన్ చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఆమె యూసర్ ఐడీ, పాస్ వర్డ్ ఓక బుక్ చివర రాసుకున్నారు. ఇది గమనించిన ప్రవీణ్ బుక్ చివర ఉన్న యూసర్ ఐడీ, పాస్ వర్డ్ ఫోటో తీసుకున్నట్లు తెలిసింది.

పెన్ డ్రైవ్ ఆ తర్వాత ప్రవీణ్, రాజశేఖర్ కాన్ఫిడెన్షియల్ రూమ్ లో కి వెళ్లి ఏఈ పరీక్షకు సంబంధించి జనరల్ స్టడీస్, సివిల్ పేపర్లు, టౌన్ ప్లానింగ్ పరీక్ష పేపర్లను తమ పెన్ డ్రైవ్ లోకి కాపీ చేసుకున్నారు. వాటిని ప్రింట్ కూడా తీసుకున్నారు. రేణుక, డాక్యాకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ప్రవీణ్ కు కొంత డబ్బు చెల్లించి పేపర్లు తీసుకెళ్లారు. ఆ తర్వాత ఏఈ పరీక్ష పేపర్లు విక్రయించేందుకు ప్రయత్నాలు చేశారు.

కేతావత్ శ్రీనివాస్ ఈ క్రమంలో రేణుక సోదరుడు, మాన్సూర్‌పల్లి తండా సర్పంచ్ కుమారుడైన కేతావత్ రాజేశ్వర్‌నాయక్‌ను.. అతడి ద్వారా మేథుల్ ఠాణాలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కేతావత్ శ్రీనివాస్ సంప్రదించారు. కానీ శ్రీనివాస్ తాను ఎప్పెక్షి ప్రిపేర్ అవుతున్నట్లు చెప్పాడు. అయితే తనకు తెలిసిన నీలేశ్ నాయక్, గోపాల్ నాయక్ కు చెప్పాడు.

రేణుక, డాక్యా వారు పేపర్లు కొనడానికి సిద్ధంగా ఉండడంలో రేణుక, డాక్యాతో రూ.13. 5 లక్షలకు బేరం మాట్లాడుకున్నారు. అడ్వాన్స్ కూడా తీసుకున్నారు. వారిద్దరితో పాటు రాజంద్ర నాయక్ ను మహబూబ్ నగర్ గండీడ్ మండలం పంచగల్ తండాలోని తమ ఇంటికి తీసుకెళ్ల డాక్యా. మార్చి 5న డాక్యా అభ్యర్థులను తీసుకుని సరూర్ నగర్ లోని పరీక్ష కేంద్రంలు పరీక్ష రాయించిన అనంతరం వెళ్లిపోయాడు. 6న మళ్లీ ప్రవీణ్‌ను కలిసిన రేణుక, డాక్యా మరో రూ.5 లక్షలు ఇచ్చారు.

రిటైర్మెంట్

తెల్లవారింది!!వాకింగ్ కి వెళ్లి వచ్చాను. శ్రీమతి మంచి కాఫీ అందించింది. కాఫీ కప్పు అందించి వెళ్ళిపోతున్న విద్యాధరితో "కొంచెం సేపు కూర్చో వచ్చు కదా!" అన్నాను.

" కూర్చుంటే పనులు ఏం కావాలి!" అంది. "అవి ఎప్పుడూ ఉండేవే కదా!" అన్నాను కాఫీ రుచి ఆస్వాదిస్తూ. ఈ మాట అన్న మీరే ఆఫీస్ కి బయలుదేరేటప్పుడు క్యారియర్ ఇంకా రెడీ కాలేదా? అంటారు" అన్నది విద్యాధరి చిన్నగా నవ్వుతూ.

" ఆ అవకాశం నీవు ఎప్పుడు నాకు ఇచ్చావు? అన్నీ ముందే సిద్ధం చేసేస్తావు?" అన్నాను.

కాఫీ కప్పు అందుకుంటూ "మీరు పేపర్ చూస్తూ ఉండండి. ఇప్పుడే వచ్చేస్తాను" అని కిచెన్ లోకి వెళ్ళింది.

ఎప్పుడూ అవిశ్రాంతంగా పని చేసే నా భార్యను చూస్తుంటే నాకెప్పుడూ బాధగా ఉంటుంది. పెళ్లి అయిన కొత్తలో

ఎప్పుడూ ఏదో ఒకటి నాకు చేసి పెడుతూ ఉండేది. తరువాత పిల్లలు పుట్టారు. వాళ్ళ తిండి తిప్పలు..

స్కూల్ కి పంపడం...

చదివించడం ...ఇలా అన్నలు విశ్రాంతి అనేది ఉండేది కాదు.

నేను సాయం చేయబోతే "చేస్తున్న ఆఫీస్ పని చాలు..ఇంట పనుల జోలికి రావద్దు" అనేది. తన ప్రేమ నాకెప్పుడూ బాధను మిగిల్చేది. తనకేం చేయ లేక పోతున్నాను అన్నదే ఆ బాధ.

పిల్లలు పెద్ద వాళ్ళుఅయ్యారు. చదువులు...ఉద్యోగాలు..పెళ్ళిళ్ళు... అన్నీ అయ్యాయి. అబ్బాయికి ముంబై లో ఉద్యోగం. పెళ్లి చేసేసాం. కూతురు...అల్లుడు చెన్నైలో స్థిర పడి పోయారు.

అయినా విద్యాధరి అవిశ్రాంతంగా శ్రమిస్తునే ఉంటుంది. చెప్పినా వినకుండా మనం ఇద్దరమే కదా అని పని మనిషినిమాన్పించేసింది. పద్దన్నా వినకుండా నాకు ఆరోగ్యాన్ని కొన్ని..రుచికి కొన్ని వంటలు చేసి పెడుతుంది. ఆమె ప్రేమకు నేను సదా ఫిదా అవుతుంటాను.

నేను రిటైర్మెంట్ కి దగ్గర పడ్డాను. రిటైర్ అయ్యాక ఆమె వద్దన్నా వినకుండా పనిలో సహాయ పడాలని నిశ్చయించుకున్నాను.

ఎదురు చూసిన రోజు రానే వచ్చింది.

ఆరోజు నా పదవి విరమణ రోజు .మా ఆఫీస్ స్టాఫ్ నా రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా ఏర్పాటు చేశారు. ఆ సభకు నాతోపాటు నా శ్రీమతి ని కూడా ఆహ్వానించారు.

తను కూడా సంతోషంగా ఆ ఫంక్షన్ కి వచ్చింది.

సభానదులు అందరూ నాతో పాటు శ్రీమతికి కూడా అభినందనలు తెలియ బరిచారు. నేను ఆఫీస్ విధులు సక్రమంగా నిర్వహించడం లో ఆమె సహకారం ఎంతో ఉన్నదన్నది ఆ అభినందన సారాంశం. ఆ తరువాత నా రిటైర్మెంట్ జీవితం ఉల్లాసంగా..

ఉత్సాహంగా కొనసాగాలని అందరూ కోరుకున్నారు. అది విన్నవిద్యాధరి మౌనంగా నవ్వుకుంది.అది చూసిన నేను " మా గృహిణులకు రిటైర్మెంట్ అనేది లేదు కదా!" అని నవ్వుకున్నట్లు భావించాను.

అది నిజం. గృహిణులది రిటైర్మెంట్ అనేది లేని జీవితం. అయితే వాళ్ళు అలా భావించరు.

అయినవాళ్లకు చేయడంలో ఆనందం వెదుక్కుంటారు.

మమ్మల్ని ఇద్దరినీ ఘనంగా సత్కరించి విలువైన కానుకలతో కారులో ఇంటికి సాగనంపారు.

తెల్లవారింది. విద్యాధరి నిద్ర లేచేసరికి నేను కాఫీ చేసి ఫ్లాస్క్ లో పోసి ఉంచాను. తను లేవగానే తనకు ఒక కప్పు కాఫీ ఇచ్చి నేనో కప్పు అందుకున్నాను.

విద్యాధరి కాఫీ కప్పు అందుకుంటూ "ఏమిటిది? కొత్తగా?" అన్నది." నేను రిటైర్ అయిపోయాను. ఇక నీకు సాయంగా ఉంటాను. ఇంతకాలం ఎంతో కష్ట పడ్డావు!" అన్నాను.

అందుకు విద్యాధరి చిన్నగా నవ్వి " మీరు చేస్తానన్నా నేను చేయిస్తానా?" అంది.

అదే ఇప్పటివరకూ సమస్య.ఇక నీవు మారాలి!" అన్నాను."

నాకు ఆరోగ్యం బాగోనప్పుడు ఇంటి పనులు చేద్దురు గాని! అప్పటి వరకు ఇలాంటి పనులు చేయకండి! అది నాకు బాధనమిగులున్నుంది" అని కిచెన్ లొకినడిచిందివిద్యాధరి.చిన్నగా నిట్టూర్చాను.

ఇదినేను ముందు ఊహించిందే! అందుకు బదులుగా ఏం చేయాలో సిద్ధం చేసుకునే ఉన్నాను.

వారం రోజుల తరువాత ఒక రోజు బయటకు వెళ్ళినప్పుడు నాతో పాటు ఒక పాపను ఇంటికి తీసుకు వచ్చాను. ఆ పాప వయసు పదేళ్లు.పేరు వల్లిక.

ఆ అమ్మాయిని చూడగానే నా భార్య" ఎవరీ అమ్మాయి.చక్కగా ఉంది!" అని దగ్గరకు తీసుకుంది.

నేను సోఫాలో తీరుబడిగా కూర్చుని చెప్పాను." ఈ అమ్మాయి పేరు వల్లిక.

మా ఆఫీస్ లో పని చేసే అటెండర్ మనవరాలు.

ఈ మధ్య కరోనా వచ్చి ఇంటిల్లిపాదీ చనిపోయారు.బంధువులు ఎవరూ దగ్గరకు తీయలేదు. ఆఫీస్ లో ఈ అమ్మాయి విషయం చర్చకు వచ్చినప్పుడు నేను మన ఇంటిలో ఉంటుందని చెప్పాను.ఇంతవరకూ ఎవరి పంచనో ఉంది.ఇప్పుడే వెళ్లి తీసుకు వచ్చాను" అని చెప్పాను.

మంచి పని చేశారు.కాకపోతే ముందుగా నాకో మాట చెప్పుఉండవలసింది" అంది విద్యాధరి." చెప్తే ఏం చేసేదానివి?" అన్నాను.

"కాస్త ముందుగానే సంతోషించే దాన్ని" అన్నది.

" నిన్ను సర్ప్రైజ్ చేద్దామని చెప్పలేదు.ఇక మీదట వల్లిక నీకు ఇంటి పనుల్లో సాయంగా ఉంటుంది" అన్నాను. " మిమ్మల్ని పనులు చేయ వద్దు అన్నానని మీ పంతం ఇలా తీర్చు కుంటున్నారా?" అని నవ్వింది విద్యాధరి.

బెరుకు బెరుకుగా ఉన్న వల్లికతో, విద్యాధర" ఏం భయం లేదు.నీకు మేం ఉన్నాం. సంతోషంగా ఉండు"అన్నది.

ఒక అనాథకు కాస్తంత గూడు కల్పించినందుకు నాకు సంతోషం అనిపించింది.

ఆ తరువాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రెండు వారాల పాటు ఆఫీస్ కి వెళ్ళవలసి వచ్చింది.ఒకరోజు, ఉదయం వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాను.

అలసటతో వచ్చిన నన్ను ఎప్పటిలానే విద్యాధరి మంచి కాఫీతో పలకరించింది. " కాఫీ నీవు తెచ్చావే?వల్లికకు పనులు అలవాటు చేయి" అన్నాను.

" వల్లిక లేదు" అని చెప్పింది విద్యాధరి.

"ఎక్కడికి వెళ్లింది?" అని అడిగాను." తను వెళ్ళలేదు.నేనే పంపింది వచ్చాను" అంది.

నా మనసుచివుక్కుమంది. ఆదరించినట్లు ఆదరించి నేను లేని సమయంలో ఆ అమ్మాయిని పంపేయడం నాకు నచ్చలేదు.

అయినా విద్యాధరి వైపుఅపనమ్మకంగా చూస్తూ " ఎందుకిలా చేశావు విద్యా!" అన్నాను.

" మీరు ఆ పిల్లను తెచ్చి నన్ను సర్ప్రైజ్ చేశారు.

నేనా ఆ పిల్లనుపంపి మీకు సర్ప్రైజ్ ఇచ్చాను" అంది.నా వదనం వివర్ణం అయింది.

"నాతో ఒక మాట చెప్పి ఉండవలసింది"అన్నాను." వల్లికను ఇక్కడకు తెచ్చేటప్పుడు మీరు నాకు చెప్పారా?" అంది. నా భార్య నుంచిఅటువంటిది నేను ఊహించలేదు.మౌన వహించాను.

మనసులో తెలియని బాధ.ఒక పసి దానికి ఆశలు కల్పించి వంచించాను అనిపించింది.

నేను భాళీ చేసిన కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టాను. విద్యాధరి నా వంకే చూస్తున్నది.

అంతలో కాలిగ్ బెల్ మోగింది. విద్యాధరి వెళ్లి తలుపు తీసింది.ఎదురుగా స్కూల్ యూనిఫాం లో వల్లిక.నాకు ఏం జరిగిందో బోధ పడింది.వల్లిక స్కూల్ బ్యాగ్ తో లోనికి వచ్చి నాతో" అంకుల్!అంటే నన్ను కాన్వెంట్ లో చేర్పించారు" అని చెప్పింది.ఆ అమ్మాయి కళ్ళు సంతోషంతో మెరుస్తున్నాయి.నేను విద్యాధరి వంక సంతోషంగా చూసాను.

అప్పుడు విద్యాధరి " నా సుఖం కోసం వల్లిక భవిష్యత్ పాడు చేయడం నాకు సమంజసంగా తోచలేదు.అందుకే కాన్వెంట్‌లో చేర్పించాను.చదువుకుంటూ కూడా నాకు సాయం చేయవచ్చు" అంది చిరు నవ్వుతో. నాకు నా భార్యలో మా అమ్మ కనిపించింది.

సృష్టిలో స్త్రీని మించిన కరుణా మూర్తి ఎవరు ఉంటారు.

కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి



మన శరీరంలో ఉన్న ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి. మన శరీరమంతా ప్రవహించే రక్తాన్ని ఈ కిడ్నీలేశుద్ధి చేస్తాయి. ఎప్పటికప్పుడు రక్తంలో చేరే మలినాలను తొలగించి యూరిన్ రూపంలో బయటకు పంపుతాయి. కిడ్నీలు మన బాడీలోని యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాదు, కిడ్నీలు రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్తత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి, ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. శరీరంలో మినరల్స్ సమతుల్యతను నియంత్రించడంలో కిడ్నీలు తోడ్పడతాయి. ప్రస్తుతం కాలంలో కిడ్నీలో రాళ్ల సమస్య ఎక్కువైంది. మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే.. ఆ బాధ వర్ణనాతీం. ప్రశాంతంగా కూర్చోనీయదు, హాయిగా పడుకోనీయదు. చాలా సందర్భాల్లో నీళ్లు ఎక్కువగా తాగితే.. రాయి బయటకు వస్తుంది. కొన్ని సందర్భాల్లో రాయి మరీ పెద్దగా ఉంటే.. దాన్ని ఆపరేషన్ చేసి బయటకు తీస్తారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి అనేక కారణాలున్నాయి.

రాళ్లు ఎలా ఏర్పడతాయి.. కిడ్నీలో రాళ్లు రెండు రకాలుగా ఉంటాయి. కాల్షియం ఆక్సినేట్, కాల్షియం ఫాస్ఫేట్. మూత్రంలో ద్రావణం, సాలిడ్ కంపోనెంట్ ఉంటుంది. సాలిడ్ కంపోనెంట్‌లో సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్ కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలుంటాయి. సాలిడ్ కంపోనెంట్‌లు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయి. మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయి. ఇవి మూత్రకోశంలో కదులుతుంటాయి కూడా. సాధారణంగా ఆక్సలేట్ లేదా ఫాస్ఫరస్‌లతో క్యాల్షియం కలవటం వల్ల ఏర్పడే రాళ్లే ఎక్కువగా కనిపిస్తుంటాయి. మన శరీరం ప్రోటీన్‌ను వినియోగించుకునే క్రమంలో వెలువడే యూరిక్ యాసిడ్‌తోనూ రాళ్లు ఏర్పడొచ్చు.

నీళ్లు సరిగ్గా తాగకపోయినా.. మనం సరిపడా నీళ్లు తాగితే.. మన శరీరంలోని లోపలి నుంచి శుభ్రం అవుతుంది. మన శరీరం మొత్తం డీటాక్స్ అవుతుంది. సరిపడా నీళ్లు తాగకపోతే.. రాళ్లు ఏర్పడటానికి దారితీసే పదార్థాలు కిడ్నీలో పేరుకుంటాయి. నీరు ఎక్కువగా తాగటం వల్ల రాళ్లు ఏర్పడటానికి దారితీసే పదార్థాలు పలుచగా అవుతాయి. దీంతో ఇవి మూత్రంతో పాటు తేలికగా బయటకు వచ్చేస్తాయి. రోజూ కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

తగినంత కాల్షియం తీసుకోకపోయినా.. ఆహారం ద్వారా తగినంత క్యాల్షియం తీసుకోకపోయినా కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంది. తగినంత క్యాల్షియం లేకపోతే.. మూత్రంలో ఆక్సలేట్ స్థాయిలు పెరిగి రాళ్లు ఏర్పడొచ్చు. కాబట్టి వయసుకు తగినట్టుగా క్యాల్షియం తీసుకునేలా చూసుకోవాలి. 50 ఏళ్లు పైబడిన మగవారికి రోజుకు 1,000 మిల్లీగ్రాముల క్యాల్షియం అవసరం. అలాగే 800-1,000 ఐయూ విటమిన్ డి కూడా తీసుకోవాలి. ఇది క్యాల్షియాన్ని శరీరం గ్రహించుకోవటంలో తోడ్పడుతుంది.

డయాబెటిస్.. కిడ్నీ స్టోన్స్, డయాబెటిస్ మధ్య డైరెక్ట్ రిలేషన్ ఉందని పరిశోధకులు అంటున్నారు. మధుమేహం ఉన్నవారిలో ఎసిడిక్ మూత్రం ఉంటుంది. మూత్రంలో యూరిక్ యాసిడ్ అధికంగా చేరితే.. కిడ్నీలో రాళ్లు వచ్చే ముప్పు పెరుగుతుంది. కాబట్టి షుగర్ పేషెంట్స్ చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మంచి లైఫ్‌స్టైల్ పాలో అవుతూ, క్రమం తప్పకుండా వ్యాయామం, సరిపడా నీరు తాగడం, పోషకాహారం తీసుకుంటే కిడ్నీలో రాళ్లను నివారించవచ్చని అంటున్నారు.

ఉప్పు ఎక్కువగా తీసుకున్నా.. సోడియం అధికంగా తీసుకున్నా.. కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. శరీరంలో సోడియం స్థాయిలు పెరిగితే.. మూత్రంలో క్యాల్షియం స్థాయిలు పెరిగేలా చేస్తుంది. రోజుకు 2,300 మిల్లీగ్రాముల సోడియం తీసుకోవచ్చు.

ప్రొటీన్ ఎక్కువగా తీసుకున్నా.. మాంసాహారం నుంచి వచ్చే ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. మాంసం, చికెన్, గుడ్లు, సముద్ర రొయ్యలు, చేపల వంటివి ఎక్కువగా తింటే వీటి ద్వారా లభించే ప్రొటీన్.. మూత్రంలో యూరిక్ యాసిడ్ మోతాదులు పెరిగేలా చేస్తుంది. ప్రొటీన్‌ను మరీ ఎక్కువగా తీసుకుంటే రాళ్లు ఏర్పడకుండా చూసే సిట్రేట్ స్థాయిలు కూడా పడిపోతాయి.

కాఫీ/టీ ఎక్కువగా తాగినా.. కాఫీలో కెఫెన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రంలో కాల్షియం మొత్తాన్ని పెంచే అవకాశం ఉంది. కూల్ డ్రింక్స్, కార్బొనేటేడ్ డ్రింక్స్‌కు కూడా దూరంగా ఉండాలి. వీటిలో ఫాస్ఫేట్ ఎక్కువగా ఉంటుంది. ఇవి రెండూ కిడ్నీ రాళ్లకు దారితీసేవే.

వ్యాయామంతో మధుమేహానికి చెక్ పెట్టండి

మధుమేహానికి చికిత్స చేయడం అంటే కేవలం మగరని నియంత్రించడం మాత్రమే కాదు. మధుమేహం కారణంగా అనేక ఇతర వ్యాధులు పుట్టుకొస్తాయి. అంతే కాదు మధుమేహంతో బాధపడేవారి పాదాలు కూడా పాడవుతాయి. ఇందులో, కాలు యొక్క నరాలు దెబ్బతింటాయి, దీని వలన రోగి గాయపడిన తర్వాత కూడా ఆ గాయాలను మాన్పడం కూడా సాధ్యం కాదు. అంతే కాదు, బ్లడ్ ఎటాక్ నిదానంగా మొదలవుతుంది, దీని వల్ల కాలికి గాయం చాలా కాలం తర్వాత నయమవుతుంది, మరియు ఈ సమస్యలన్నిటికీ త్వరగా చికిత్స చేయకపోతే, ఇది పాదాలలో వాపు వంటి ప్రాణాంతక సమస్యకు దారితీయవచ్చు.

కాబట్టి మీకు కూడా మధుమేహం ఉంటే, మీరు సరైన మందులు తీసుకోవాలి మరియు మంచి జీవనశైలిని అనుసరించాలి. లేదంటే శరీరంలో రక్తనాళాలు దెబ్బతిని రక్తప్రసరణ సరిగా జరగదు. కాళ్లు, పాదాలు నీళ్లతో నిండిపోయి కాలు ఉబ్బినట్టు కనిపిస్తాయి. ఊబకాయం, గుండె సమస్యలు, కాలేయ సమస్యలు మరియు మూత్రపిండాల సమస్యలు ఉన్నవారిలో కూడా అదే జరుగుతుంది. చాలా సందర్భాలలో, ప్రాథమిక లక్షణాలు గుర్తించిన వెంటనే వాటికి చికిత్స చేయవచ్చు, కాబట్టి మీ పాదాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు తీసుకోవలసిన కొన్ని సాధారణ మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

ముందుగా బరువు తగ్గండి: ఊబకాయం సమస్య ఉంటే మధుమేహం సమస్య మొదలవుతుంది. కాబట్టి ముందుగా మీ శరీర బరువు తగ్గించుకోవడానికి ప్రయత్నించండి.

ఇది రాబోయే రోజుల్లో రక్తపోటు మరియు గుండె జబ్బుల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. ఎందుకంటే రక్తపోటు కూడా పెరిగితే కాళ్లు, కీళ్లలో నీరు నిండిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయి ఒకేలా ఉండదు. ఇది మీ రక్తనాళాలను దెబ్బతీస్తుంది. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండండి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి: మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీరు వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. నిశ్చల జీవనశైలి మీ కోసం కాదు. ఎందుకంటే ఇది మీ కాళ్లలో వాపుకు కారణమవుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మీ పాదాల ఎముకలు మరియు కీళ్ళు బలపడతాయి మరియు పాదాలలో రక్త ప్రసరణ కారణంగా మీ రక్తంలో చక్కెర స్థాయి కూడా స్థిరంగా ఉంటుంది. కానీ ఏదైనా వ్యాయామం చేసే ముందు, మీరు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి ఎందుకంటే కఠినమైన వ్యాయామం చేయడం వల్ల పాదాలలో వాపు పెరుగుతుంది.

ఉదయం నిద్రలేచిన వెంటనే గంటసేపు నడవండి. దీన్ని ప్రతిరోజూ అనుసరించడం వల్ల మీ కాళ్లలో వాపు తగ్గుతుంది మరియు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఈత లేదా సైక్లింగ్ కూడా ప్రతిరోజూ చేయవచ్చు.

మీ పాదాలను ఎలివేట్ చేయండి: ప్రతిరోజూ 10-15 నిమిషాలు మీ పాదాలను పైకి లేపండి, ఇది మీ పాదాలలో వాపును తగ్గిస్తుంది. కాళ్లను పైకి లేపడం ద్వారా, కణజాలం చుట్టూ పేరుకుపోయిన ద్రవం బయటకు వచ్చి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. ఇదొక గొప్ప టెక్నిక్. మీరు మీ కాళ్ళను మీ గుండె పైన ఉంచినప్పుడు, మీ కాళ్ళ నుండి మీ తలకు మెరుగైన రక్త ప్రసరణ ఉంటుంది. దీని కోసం, మీరు నిద్రిస్తున్నప్పుడు మీ కాళ్ళ క్రింద ఒక దిండు ఉంచండి లేదా మీకు ఎదురుగా మరొక కుర్చీని ఉంచండి మరియు ఎక్కువసేపు కూర్చున్నప్పుడు మీ కాళ్ళను ఉంచండి.

కంప్రెషన్ లెగ్ బ్యాగ్స్ మరియు పట్టీలను ఉపయోగించండి: డయాబెటిక్ రోగులకు కంప్రెషన్ లెగ్ బ్యాగ్స్ మరియు పట్టీలు ఈరోజు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి, ఇవి ప్రభావిత ప్రాంతానికి ఒత్తిడిని వర్తింపజేస్తాయి మరియు ద్రవం నిలువుదల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి, బాహ్య పీడనం కారణంగా ద్రవం తిరిగి కోషరస వ్యవస్థలోకి ప్రవహిస్తుంది, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, డయాబెటిక్ పేషెంట్లు లైట్ స్లైజర్ సాక్స్ ఉపయోగిస్తే, వారి పాదాలలో వాపు తగ్గుతుంది. ఇవి ఎక్కువగా మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. మీరు ఆన్‌లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చు. సలహా కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. మీకు అనుకూలమైన బ్రాండ్‌ను కొనుగోలు చేసి ఉపయోగించుకోండి.

మీ పాదాలకు మసాజ్ చేయండి: మీ మొత్తం పాదాలకు మసాజ్ చేయడం వల్ల మీ పాదాలలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది మరియు వాపు వల్ల కలిగే నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

సౌకర్యవంతమైన బూట్లు ధరించండి డయాబెటిక్ పేషెంట్లు బిగుతుగా ఉండే బూట్లు ధరించకూడదు, కాబట్టి మీ పాదాలలో వాపు వచ్చినా రక్తప్రసరణ ఆగదు కాబట్టి వీలైనంత పెద్ద బూట్లు తీసుకోండి. అలాగే, మహిళలు ముందుగానే హైహీల్స్‌కు దూరంగా ఉండాలి. మీ భంగిమ గురించి జాగ్రత్తగా ఉండండి డయాబెటిక్ పేషెంట్లు కూర్చునే భంగిమపై చాలా జాగ్రత్తలు తీసుకోవాలి ఎందుకంటే వారు ఎక్కువసేపు కూర్చుంటే లేదా నిలబడితే కాళ్లు బిగుసుకుపోవచ్చు. అలాంటి వ్యక్తులు కాళ్ళపై కూడా కూర్చోకూడదు, ఇది రక్త ప్రవాహాన్ని ప్రభావితం చేస్తుంది.

ఉప్పు తీసుకోవడం తగ్గించండి డయాబెటిక్ పేషెంట్లు తమ ఆహారంలో కొంచెం మార్పు చేస్తే, వారి పాదాల వాపును చాలా వరకు తగ్గించవచ్చు. డయాబెటిక్ పేషెంట్లు తక్కువ ఉప్పు తినాలి, ఎందుకంటే ఉప్పు రక్తపోటును పెంచుతుంది మరియు పాదాల వాపును పెంచుతుంది, వీలైనంత వరకు, తక్కువ సోడియం ఉన్న ఆహారం తీసుకోండి. సోడియం ఎక్కువైనప్పుడు ,ఇది మూత్రం మరియు చెమట ద్వారా మీ శరీరం నుండి నీరు బయటకు రాకుండా చేస్తుంది.

అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్

ప్రస్తుతకాలంలో ప్రజల్లో వివిధ రకాలుగు వ్యాధులు పెరిగిపోతున్నాయి. కరోనా తర్వాత ఎక్కువగా బాధిస్తున్న సమస్యల్లో బాడీపెయిన్స్, ముఖ్యంగా చేతులు, భుజాలు నొప్పిని అనుభవిస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే కరోనా తర్వాత గొంతునొప్పి, గొంతు మంట, గొంతు వాపు, వంటి గొంతు ఇన్‌ఫెక్షన్లు బాగా పెరిగాయనే చెప్పాలి. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ అనేది మొత్తం శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసే ఒక పరిస్థితి. ఇది శరీరంలో ఆక్సిజన్ సప్లై చేసే శ్వాసక్రియకు బాధ్యత వహిస్తుంది. శరీరం ఇన్ఫెక్షన్లకు గురైనప్పుడు ముక్కు, గొంతు, ఊపిరితిత్తులు ప్రభావితం అవుతాయి.

ఈ శ్వాస కోశ ఇన్ఫెక్షన్లో రెండు రకాలున్నాయి. అవి ఒకటి అప్పర్ రెస్పిరేటర్ మరియు లోయర్ రెస్పిరేటర్ ఇన్ఫెక్షన్ అని రెండు వర్గాలుగా విభజించారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు, ముక్కు కారటం, గొంతు నొప్పి మరియు దగ్గు. గొంతు నొప్పి, ఇన్ఫెక్షన్ అంటే ఏమి? మరి ఇది ఎలా వస్తుంది?

గొంతు ఇన్ఫెక్షన్ అనగా ఏమిటి? దీనిని గొంతు ఇన్ఫెక్షన్ అనేకంటే శ్వాసకోశ ఇన్ఫెక్షన్ అని పిలిస్తే మనకు బాగా అర్థం అవుతుంది. మనం పీల్చే గాలి ముక్కు నుండి గొంతు ద్వారా శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తులకు చేరుతుంది. ముక్కు నుండి ఎగిసవ శ్వాసనాళానికి గాలిని ప్రసరింపచేస్తే అది ఎగువ శ్వాసనాళం అంటారు.దీని లోపల ఏదైనా ఇన్ఫెక్షన్ సోకితే దానిని అప్పర్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ అంటారు. వాటిని పిలిచే పేర్లు అవి ప్రభావితం చేసే ప్రదేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి.

గొంతు ఇన్ఫెక్షన్ల రకాలు ఈ ఇన్ఫెక్షన్ ముక్కులో వస్తే రైనోవైరస్ ఇన్ఫెక్షన్ అంటారు. ముక్కు దగ్గర ఉన్న శ్వాసనాళాలకు(సైనస్)కు ఇన్ఫెక్షన్ సోకినప్పుడు దాన్ని రైనోసైనసైటిస్ అంటారు. కేవలం దిగువ భాగానికి అంటే నోటిలోపలి వెల్ల వెళ్లి ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. దీనినే టాన్సిలిటిస్ అంటారు. దీని తర్వాత గాలి మన వాయిస్ బాక్స్ స్వరపేటిక లేదా వాయిస్ బాక్స్ ప్రాంతానికి వెళుతుంది. ఇది సోకినప్పుడు గొంతు బొంగురుపోతుంది. శ్వాసనాళం గొంతు నుండి ఊపిరితిత్తుల వరకు గాలిని ప్రవేశించడానికి అనుమతిస్తుంది. గొంతులో ఉండే స్వరపేటిక, స్వర తంతువులు మనం మాట్లాడేటప్పుడు శబ్దం చేయడానికి సహాయపడతాయి. అందుకే దీన్ని వాయిస్ బాక్స్ అంటారు. ఈ ప్రాంతంలో ఇన్ఫెక్షన్ సోకినప్పుడు మనం దానిని లారింగైటిస్ అని పిలుస్తాయి. ఫలితంగా, మాట్లాడేటప్పుడు కూడా ధ్వని బయటకు రాదు. అక్కడి నుంచి కింది భాగానికి వస్తే ట్రాకిటిస్ అంటారు. ఈ టిస్ ఒక తాపజనక పరిస్థితి. ఇది వాపు వల్ల వచ్చే పరిస్థితి.

గొంతు ఇన్ఫెక్షన్‌కు కారణాలు ఏమి? సాధారణంగా అప్పుడప్పుడు గొంతు ఇన్ఫెక్షన్ కు గురి అవుతుంటుంది. దీనికి వివిధ రకాలు కారణాలున్నప్పటికి . దీనికి అత్యంత సాధారణ కారం వైరల్ ఇన్ఫెక్షన్ . వైరల్ ఇన్ఫెక్షన్స్ లో ఒకటి ఇన్ఫ్లుఎంజా వైరస్. ఇది ఒక అంటువ్యాధిలాంటిది. అందుకే దీన్ని ఫ్లూ అని కూడా పిలిస్తుంటారు. ఫ్లూ ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల వస్తుంది. ఇది జ్వరంతో కూడిన ఎగువ శ్వాసకోశ వ్యాప్తి అని పిలుస్తారు. ఈ ఇన్ఫెక్షన్ ముక్కు నుండి శ్వాసనాళం వరకు ఉంటుంది. లేదా కింద వరకు ఉండవచ్చు.

గొంతు ఇన్ఫెక్షన్లకు ఇన్ఫ్లుఎంజా ఎ వైరస్‌లు కారణమవుతాయి గొంతు ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే ఇన్ఫ్లుఎంజా ఎ వైరస్‌లలో వివిధ రకాలు ఉన్నాయి. ఈ ఇన్ఫ్లుఎంజా ఎ వైరస్‌లలో హెచ్1ఎన్1 ఫ్లూ అనే వైరస్ ఒకటి. ఇది అత్యంత వేరియంట్ వైరస్‌ని కలిగి ఉంది. అది హెచ్3ఎన్2 వలే ఉంటుంది. హెచ్1ఎన్1 సర్వసాధారణమైనది. దీనినే స్వైన్ ఫ్లూ అంటాం. ఇటువంటి వైరల్ ఇన్ఫెక్షన్ల కారణంగా, ఎగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్ ప్రజలలో ఎక్కువగా కనిపిస్తుంది.

గొంతు ఇన్ఫెక్షన్ అంటే బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ బ్యాక్టీరియాల వల్ల గొంతులో ఇన్ఫెక్షన్ రావచ్చు. అయితే ఇది తక్కువగానే ఉంటుంది, దీని నివారించుకోవడానికి యాంటీబయోటిక్స్ తీసుకుంటే సరిపోతుంది. అంటే, స్ట్రెప్టోకోకస్ వైరస్ సోకితే, గొంతు తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఇది న్యుమోనియాకు కూడా దారితీస్తుంది కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించాలి.

గొంతు ఇన్ఫెక్షన్ అంటు వ్యాధా? గొంతు ఇన్ఫెక్షన్ ఖచ్చితంగా అంటువ్యాధే అంటున్నారు. ఎలా అంటే ప్రజలు ఎక్కువగా తిరిగే రద్దీగా ఉండే ప్రదేశాలలో తమ్ములు, దగ్గు మరియు నోట ద్వారా విడుదల అయ్యే లాలాజల తుంపర్ల ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఇంట్లో ఎ ఒక్కరి ఉన్నా ఇంట్లో మిగతా వారు కూడా ప్రభావితం అవుతారు. గొంతు ఇన్ఫెక్షన్ ఎగువ శ్వాసనాళాని మాత్రమే సోకితే , అది ఒక వారంలో క్లియర్ అయిపోతుంది. కొందరికి రెండు వారాల వరకు పొడి దగ్గు ఉంటుంది. గొంతు ఇన్ఫెక్షన్ అనేది సాధారణ ఇన్ఫెక్షన్ అయినా లేదా తీవ్రమైన ఇన్ఫెక్షన్ అయినా స్వీయ-నిర్ధారణ చేసుకోకూడదు. కానీ గొంతు ఇన్ఫెక్షన్ మొదటి రోజు నుంచి మొదలై తర్వాతి రోజుల్లో మరింతగా వ్యాపించి తర్వాతి రోజుల్లో క్రమంగా తగ్గుతుంది. కానీ ఇప్పుడు వస్తున్న గొంతు ఇన్ఫెక్షన్లు చాలా భయంకరంగా ఉన్నాయి. త్వరగా తగ్గకపోగా ఇతరులకు వ్యాపిస్తున్నాయి.

గొంతు ఇన్ఫెక్షన్ కోసం వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి? గొంతును మింగడంలో ఇబ్బంది మరియు మాట్లాడేటప్పుడు, మీ మాటలు అస్పష్టంగా ఉంటే, ఈ లక్షణాలున్నప్పుడు వైద్యుడిని తప్పకుండా సంప్రదించాలి. ఇది స్ట్రెప్టోకోకస్ లేదా తీవ్రమైన హెచ్1ఎన్1 యొక్క లక్షణం కావచ్చు. గొంతు నొప్పి మరియు ఇన్ఫెక్షన్ వల్ల మాట్లాడలేకపోతుంటే ఖచ్చితంగా యాంటీబయాటిక్స్ అవసరం. యాంటీబయోటిక్స్ తీసుకున్న తర్వాత కూడా తగ్గకపోతే తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం. అందే, కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ ఈ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయినప్పుడు, వారికి ఖచ్చితంగా హెచ్1ఎన్1 పరీక్ష అవసరం. సకాలంలో చికిత్స తీసుకోకపోతే ఇవి కరోనా వంటి శ్వాసకోశ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయి.హెచ్1ఎన్1 ఊపిరితిత్తులను ప్రభావితం చేయదు. న్యుమోనియాకు కారణం కాదు. కానీ దాని వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.

గొంతు ఇన్ఫెక్షన్ కు నివారణ ఉందా? ఎలాంటి గొంతు నొప్పి, వాపు, గొంతు ఇన్ఫెక్షన్స్ ఉన్నప్పుడు, సొంత వైద్యం చేయవద్దు. అలా చేస్తే ఇన్ఫెక్షన్ మరింత తీవ్రం అవుతుంది. నొప్పి ఎక్కువగా ఉంటే తక్షణ ఉపశమనం కోసం పారాసెటమాల్ తీసుకోవచ్చు. ఉప్పు నీటితో పుక్కిలించండి. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లను తీసుకోవచ్చు. ఎల్డ్రీ వస్తే పండ్లకు దూరంగా ఉండాలి కానీ ఇతరులు పండ్లను తీసుకోవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. గొంతు ఇన్ఫెక్షన్ ఉన్నవారు హెచ్1ఎన్1 పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు. అయితే సీరియస్‌గా ఉన్నప్పుడు.. ఇంట్లోని ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి సోకినప్పుడు, డాక్టర్ తో సంప్రదించి ఈ హెచ్1ఎన్1 పరీక్ష చేయించుకోవాలి. ఇది స్ట్రెప్టోకోకస్ లేదా హెచ్1ఎన్1 ఇన్ఫెక్షన్ అయితే, యాంటీబయాటిక్స్ ఖచ్చితంగా అవసరం. ఇతర సాధారణ అంటువ్యాధులు త్వరగా క్లియర్ కావచ్చు.

పనస పండుతో అద్భుతమైన ఉపయోగాలు

ఈ రోజుల్లో చాలా మందికి రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. దీంతో పలు వైరస్‌లు, వ్యాధులు వెంటాడుతున్నారు. మంచి పోషకాలున్న ఆహారం తీసుకోకపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల వివిధ అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అయితే శరీరంలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుంది. అందుకే మంచి ఆహారం, ప్రతి రోజు పండ్లను తీసుకోవాలని వైద్యులు పదేపదే చెబుతుంటారు. రోగనిరోధక శక్తి ఉంటేనే అన్ని వైరస్‌లను తట్టుకోగలుగుతాము. ఇది వరకు వెంటాడిన కరోనా నుంచే కాకుండా వివిధ రకాల అంటు వ్యాధుల నుంచి కూడా రక్షించుకోవచ్చు. అయితే మీరు రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు అనేకమైన మార్గాలున్నాయి. శరీరంలో ఉండే బ్యాక్టీరియాను తొలగిస్తుంది. అలాగే పనస పండు (జాక్‌ఫ్రూట్) విత్తనాలను తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. వాటికి ఉప్పు, మిరియాలతో ఉడికించి లేదా వేయించి రుచికరమైన ఆహారం తయారు చేసుకోవచ్చుంటున్నారు. జింక్, విటమిన్లు, ఫైబర్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉండే ఇవి మీ ఆహారంలో జోడించి తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుందని రుజుటా దివేకర్ వివరిస్తున్నారు.

పనస పండ్లలోని ఫైటోన్యూట్రియంట్స్, ఐసోఫ్లేవిన్స్ క్యాన్సర్ కారక కణాలకు వ్యతిరేకంగా పోరాడతాయి. పనసలో ఖనిజాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఏర్పడే ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. కణజాలాల నాశనాన్ని అడ్డుకుంటాయి.

జాక్‌ఫ్రూట్ (పనస పండు)లో ఇనుము, విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్లు అధిక సంఖ్యలో ఉంటాయి.

పరస పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెంచడమే కాకుండా ఇతర వ్యాధులు దరి చేరకుండా కాపాడుతుంది.

పనస తొనలు తినడం ద్వారా మగవారిలోవీర్యకణాల సంఖ్య పెరుగుతుందని చెబుతున్నారు.

పనసలో ఉండే విటమిన్ ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది. రేచీకటి సమస్య నుంచి కాపాడుతుంది. అంతేకాకుండా చర్మం మరియు జుట్టుల ఆరోగ్యంతో ఉండేలా ఎంతగానో ఉపయోగపడుతుంది.

ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారికి పనసపండు ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఉండే పోషకాలు మరియు విటమిన్స్ రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ఇక రక్తంలోని చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది.

ఇందులో ఉండే సోడియం అధిక రక్తపోటు బారి నుండి కాపాడి గుండె నొప్పి, గుండెపోటు సమస్యల తీవ్రతను తగ్గిస్తుంది. ఆస్తమా వంటి శ్వాసకోస వ్యాధుల నుండి కాపాడుతుంది.

పనస పండు మగరు వ్యాధి ఉన్నవారికి మంచి ఆహారంగా చెప్పాలి. దీనిని తినడం వలన శరీరానికి ఇన్సులిన్ అందించిన దానితో సమానం అవుతుంది.

పనస పండులోని కాల్షియం శరీరంలోని ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ జీవక్రియలను సాఫీగా జరిగేలా చేస్తుంది. కడుపులో ఏర్పడే గ్యాసు మరియు అల్సర్ వంటి జీర్ణ సంబంధిత వ్యాధులను నివారిస్తుంది.

నులిపురుగుల మందు పంపిణీ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నుండి ఈనెల 18 వరకు నిర్వహిస్తున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో ఉన్నా అంగన్వాడీ కేంద్రం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కన్నెట సుబ్బారెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు చొక్కాకుల ఆర్జున్ అరిలోవ సచివాలయం ఈ ఎన్ ఎం పంకజ పద్మ ,ఆశా కార్యకర్త చంద్రకళ అంగన్వాడీ సిబ్బంది పాల్గొని పిల్లలకి అల్బేందజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

నేటి నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నేటి నుండి జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ కే శైలజ అన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు షెడ్యూల్ విద్యార్థిని విద్యార్థులు 30 నిమిషాలు ముందు హాజరు అవ్వాలని ఎటువంటి మాస్ కాపీఇంగ్ జరగకుండా చర్యలు చేపట్టామని ఆమె అన్నారు. మొదటి సంవత్సరం 542 ద్వితీయ సంవత్సరం 497 విద్యార్థులు పరీక్షలకు అటెండ్ అవుతున్నారని ఆమె అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు మంచినీరు ఇతర సదుపాయాలు కల్పించామని అధ్యాపక బృందం అన్ని చర్యలు చేపట్టామన్నారు. నక్కపల్లి ఎస్సై పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది తగు చర్యలు చేపడతారని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తారని ఆమె అన్నారు. ఈ పరీక్షలు ఈనెల 15 నుండి 29వ తేదీ వరకు జరుగుతాయి స్పెషల్ స్క్వాడ్ సూపర్వైజరింగ్ చేస్తారని ప్రిన్సిపల్ విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ చరిత్ర అధ్యాపకులు అప్పారావు ఎస్సై శిరీష అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి డా. కోనేరు రంగారావు వర్ధంతి (మార్చి 15)

కోనేరు రంగారావు, కాంగ్రెసు పార్టీకి చెందిన రాజకీయనాయకుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధిశాఖ మాజీ మంత్రి. మాజీ ఉప ముఖ్యమంత్రి.

కోనేరు రంగారావు, 1935, జూలై 26న కృష్ణాజిల్లా గూడవల్లి గ్రామములో ఒక దళిత కుటుంబంలో జన్మించారు. ఈయన తండ్రి తాతయ్య. గూడవల్లి గ్రామానికి పంచాయితీ సర్పంచిగా రాజకీయ జీవితము ప్రారంభించిన రంగారావు సర్పంచిగా 10 సంవత్సరాలు పనిచేశారు. ఆ తరువాత కంకిపాడు నియోజకవర్గము నుండి శాసనసభకు ఎన్నికై, సామాజికాభివృద్ధి శాఖా మంత్రి అయ్యారు. ఈయన పురపాలక శాఖ, దేవాదాయ శాఖ, సామాజికాభివృద్ధి శాఖలలో మంత్రిగా పనిచేశారు. కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. రంగారావు కృష్ణా జిల్లా తిరువూరు శాసన సభా నియోజకవర్గము నుండి శాసనసభకు రెండు పర్యాయములు ఎన్నికైనారు. 1989 శాసన సభ ఎన్నికలో రంగారావు కాంగ్రెస్ నుండి రవీంద్రనాథ్ టీడీపీ అభ్యర్థి గా పోటీపడగా రంగారావు విజయం సాధించారు. 1994,99 ఎన్నికలో రంగారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ఎన్. స్వామి దాసు చేతిలో రెండు పర్యాయాలు ఓటమి చెందారు. 2004 లో అదే స్వామి దాసు పై విజయం సాధించారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఏర్పడ్డ ప్రభుత్వంలో వీరు పుర పాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గా పదవిని నిర్వహించారు. 2010 మార్చి 15 న వీరు మరణించారు. ఆయన సతీమణి కోనేరు ఆలీసమ్మ. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉండగా కోనేరు రంగారావు నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పరిచారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో భూపంపిణీ కార్యక్రమాల అమలును పరిశీలించి, ఈ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సూచనలు చేసేందుకు ఏర్పాటు చేసిన కమిటీయే కోనేరు రంగారావు కమిటీ. ఈ కమిటీని నాటి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2004 డిసెంబర్ 1 నాటి జీవో %ఎం.చిశీ%.977, 2004 డిసెంబర్ 23 నాటి జీవో %ఎం.చిశీ%.1091 ల ద్వారా ఏర్పరచింది. ఈ కమిటీ తన నివేదికను 2006 లో ప్రభుత్వానికి సమర్పించింది. దీనిని ప్రభుత్వం 2007 మే 27 న బహిరంగ పరిచింది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108

తిరుమలకు వచ్చే భక్తుల ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీతో అక్రమాలను అరికట్టాచ్చు

తిరుమల/తిరుపతి: శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీతో కేవలం ఐదు నుంచి 10 నిమిషాల వ్యవధిలో గదులు పొందుతున్నారని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టీటీడీ ఈవో ధర్మారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వల్ల గదుల రొటేషన్ పూర్తిగా తగ్గుందన్నారు. అయితే టీటీడీ నిర్ణయంతో భక్తులు భిన్నవాదనలు వినిపిస్తున్నారు.

రెండుసార్లు ఒక్కరే ఉండాలి దళారి వ్యవస్థను నిర్మూలించేందుకు ఈ టెక్నాలజీ చక్కగా ఉపయోగపడుతుందని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. సామాన్య భక్తులు ఎవరైతే గదుల కొరకు పేర్లు రిజిస్ట్రేషన్ సమయంలో ఫేస్ రికగ్నిషన్ చేసుకుంటున్నారో, వారే ఉపవిచారణ కార్యాలయాల్లో గదులు పొంది, ఖాళీ చేసే సమయంలో కూడా నేరుగా వెళ్లి ఖాళీ చేస్తునే కాషన్ డిపాజిట్ రిఫండ్ చేయడం జరుగుతుందని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వివరించారు.

నెలకు ఒక్కరికి ఒక్కసారే గదులు ఒకసారి తమ అథార్ కార్డుతో గదులు పొందిన భక్తులు మళ్లీ 30 రోజుల తర్వాతే టీటీడీకి సంబంధించిన గదులు పొందేందుకు అవకాశం ఉంటుందని ఈవో ధర్మారెడ్డి స్పష్టటం చేశారు. మార్చి 15 తేదీ నుండి మార్చి 12వ తేదీ వరకు తిరుమలలో గదుల కేటాయింపు ద్వారా అత్యధికంగా రూ.2.95 కోట్ల రాబడి వచ్చిందని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు.

సీఆర్ ఓ దగ్గరకు కౌంటర్ అడ్వాన్స్ బుకింగ్, కౌంటు బుకింగ్ లో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి చెప్పారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో వసతి గదుల కోసం పేర్ల నమోదు కౌంటర్లను ప్రయోగాత్మకంగా త్వరలో సీఆర్ఓ వద్దకు మార్చనున్నట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. అదేవిధంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 లో భక్తులకు అందించే ఉచిత లడ్డులో కూడా ఫేస్ రికగ్నిషన్ ద్వారా అక్రమాలను అరికట్టినట్లు టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు.

క్యూకాంప్లెక్స్ లో లడ్డూలు కావాలంటే ? ఇక ముందు వైకుంఠం క్యూకాంప్లెక్స్ లో మనిషి లేకుండా లడ్డూ రాదని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వివరించారు. అంతకుముందు మీడియా ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వల్ల భక్తులు పొందుతున్న సౌకర్యాలను టీటీడీ ఈవో ధర్మారెడ్డి వివరించారు. అయితే నెలకు ఒక్కరికి ఒకేసారి తిరుమలలో గదులు కేటాయిస్తామని టీటీడీ స్పష్టం చెయ్యడంతో శ్రీవారి భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ బ్యాలెట్ పేపర్ అకౌంట్ తనిఖీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం-విజయనగరం-శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు - 2023 పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ్ జైన్ సమక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేసిన అభ్యర్థులతో పోలింగ్ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. అందుకు పనిచేసిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం జరిగిన పోలింగ్‌కు సంబంధించి బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ్ జైన్ సమక్షంలో ర్యాన్డమ్‌గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోగాపురం, గుర్ల, గుమ్మలక్ష్మీపురం, డెంకాడ, ఎలమంచిలి, ఆకిలమెట్ట, అక్కయ్యపాలెం, చంద్రంపాలెం, రాంబిల్లి తదితర పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతం పీవో డైరీతో సరిపోల్చారు. చివరి సమయంలో ఎక్కువగా ఓటు వినియోగించుకున్న పోలింగ్ కేంద్రాలు, బెండర్ ఓట్లు వివరాలు ఎన్నికల పరిశీలకులు తనిఖీ చేశారు.

అనంతరం పోటీ చేసిన అభ్యర్థులు ఓటింగ్ సరళిపై తమ అభిప్రాయాలను అబ్జర్వర్‌కు వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.సన్.విశ్వనాధన్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, విజయనగరం ట్రైనీ కలెక్టర్ శ్రీఖర్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, ఆరు జిల్లాల సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ అవకతవకలపై విచారణ జరపాలి : మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం..!

అమరావతి: రాష్ట్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గాలకు పోలింగ్ ప్రక్రియ ముగిసింది. 16వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. పట్టభద్రులు-3, ఉపాధ్యాయులు- 2, స్థానిక సంస్థల కోటాలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఎన్నుకోనున్నారు ఓటర్లు. ఇప్పటికే అయిదు స్థానిక సంస్థల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పోలింగ్ సందర్భంగా తిరుపతిలో భారీగా బోగస్ ఓట్ల నమోదయ్యాయంటూ ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. నకిలీ ఓట్లు పెద్ద సంఖ్యలో పోల్ అయ్యాయంటూ తెలుగుదేశం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, భారతీయ జనతా పార్టీ చీఫ్ సోము వీర్రాజు, వామపక్ష నేతలు.. విమర్శించారు. కొన్ని కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ వారు డిమాండ్ చేశారు.

క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలను పరిశీలించినప్పుడు బోగస్ ఓటర్ల వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు ఆరోపించారు. తిరుపతి నెహ్రూ నగర్ లోని వైసీపీ కార్యాలయ అడ్రస్ మీద 30 మంది నకిలీ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓటు వేశారంటూ విమర్శించారు. ఖాళీ స్థలాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు నివసిస్తున్నట్లు నకిలీ అడ్రస్ లను వైసీపీ నాయకులు సృష్టించారని మండిపడ్డారు. అనంతపురంలో ఇదే పరిస్థితి తలెత్తినట్లు విమర్శించారు.

దీనిపై తాజాగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పందించారు. ఏపీలో ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గాల పోలింగ్ ప్రక్రియ మొత్తం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉందని విమర్శించారు. 10వ తరగతి కూడా చదవని వారిని పట్టభద్ర ఓటర్లుగా ఓటు హక్కు కల్పించిన విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. దీనిపై టీవీ ఛానళ్లల్లో కథనాలు కూడా ప్రసారం అయ్యాయని గుర్తు చేశారు.

అయినప్పటికీ.. అలాంటి చోట రీపోలింగ్ కు ఆదేశించకపోవడంపై తనను ఆశ్చర్యాన్కికి గురి చేసిందని ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఆయా పార్టీలు రీపోలింగ్ కు డిమాండ్ చేసినప్పటికీ ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం సరికాదని అన్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనాకు లేఖ రాశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ఒక ప్రహసనంగా ముగిసిందంటూ ఎల్వీ సుబ్రహ్మణ్యం విమర్శించారు. బోగస్ ఓట్లను నమోదు చేస్తున్నట్టు ఆధారాలు కనిపిస్తున్నా, చర్యలు తీసుకోకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. బోగస్ ఓట్లు, ఎన్నికల నిర్వహణ అవకతవకలపై తక్షణమే విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పాండిమణికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు శ్రీ పాండిమణి గారి సిద్ధాంత వ్యాసం "నాన్‌లీనియర్ పైజెట్ ఎలిమెంట్ మోడలింగ్ అండ్ పారామెట్రిక్ స్టడీస్ ఆన్ రీఇన్ఫోర్స్డ్ అండ్ అన్‌బాండెడ్ పార్టియల్లీ ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ బీమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది.

పాండిమణి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె ఐఐఐటి&టి డైరెక్టర్ ప్రొ.జి.యేసురత్నం మరియు విజయనగరంలోని ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.పి.మార్కండేయ రాజు గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

మలావిని వణికిస్తున్న ఫ్రెడ్డీ తుఫాన్

99 మంది మృతి

ఉష్ణమండల తుఫాను ఫ్రెడ్డీ తూర్పు ఆఫ్రికా దేశం మలావిలో తాకింది. ఈ తుఫాన్ తో దాదాపు 99 మంది మరణించారని అధికారులు మంగళవారం తెలిపారు. ప్రస్తుతం రెస్క్యూ మిషన్ కొనసాగుతోందని అధికారులు వివరించారు. ప్రాణాలు పోయిన వారిలో 60 మృదేహాలను గుర్తించినట్లు తెలిసింది. నెల వ్యవధిలో ఇది రెండో తుఫాన్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

బ్లాంటైర్ వాణిజ్య నగరమైన బ్లాంటైర్‌లోనే 85 మరణాలు నమోదయ్యాయని డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ అథార్టీ కమిషనర్ చార్లెస్ కలెంబా చెప్పారు. తుఫాను కారణంగా తీవ్రంగా ప్రభావితమైన 10 జిల్లాల్లో అస్తి నష్టంతో పాటు చాలా మంది గాయాలయ్యాయి. బ్లాంటైర్‌లో 134 మందికి తీవ్రమైన గాయాలు అయినట్లు కలేంబా చెప్పారు. బ్లాంటైర్‌తో సహా ప్రభావిత జిల్లాల్లో నివాస గృహాలు కూలిపోవడం, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడం వల్ల మరణాలు సంభవించాయి.

నదులు ఫ్రెడ్డీ తుఫాన్ ధాటికి అక్కడు నదులు పొంగిపొర్లుతున్నాయి. తుఫానుతో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు కూడా దెబ్బతిన్నాయి. దీంతో చాలా చోట్ల విద్యుత్ నిలిచిపోయింది. సోమవారం ఉదయం నుంచి దాదాపు దేశం మొత్తం చీకటిలో ఉంది. మలావియా అధ్యక్షుడు లాజరస్ చవ్వేరా దక్షిణ ప్రాంతంలో తీవ్రంగా ప్రభావితమైన 10 జిల్లాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

మొజాంబిక్ ఫ్రెడ్డీ అనేది అత్యంత బలమైన ఉష్ణమండల తుఫానుగా ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. ఇది దీర్ఘకాలం కొనసాగే తుఫాను కూడా కావచ్చని అంచనా వేసింది. ఆదివారం ఇది మొజాంబిక్‌ను తాకింది. హిందూ మహాసముద్రంలోని ద్వీప దేశమైన మడగాస్కర్‌కు ఈ తుఫాను ధాటికి నష్టపోయింది. ప్రభావిత ప్రాంతాల్లోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, ఫోన్ సిగ్నల్స్ నిలిపివేయడంతో మొజాంబిక్‌లో సంభవించిన నష్టం, మరణాల సంఖ్యను గుర్తించడం కష్టంగా మారింది.

విజయనగరం సబ్ జైల్లో సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు

విజయనగరం: జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు సాతి స్వచ్ఛంద సంస్థ కలసి విజయనగరం సబ్ జైల్ లో ఉన్న వారికి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో బాగంగా డా. జె. రామేశ్వరి ప్రభు, ఆడనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ మరియు లేప్రసి) పాల్గొని హెచ్.ఐ.వి/ఎయిడ్స్ తమ జీవితాలలోనికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పి. బాలాజి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో టి. దుర్గారావు, సూపరింటెండెంట్, సబ్ జైల్, విజయనగరం, శ్రీ. డి. త్రినాథ్, కౌన్సెలర్ , సుఖ వ్యాధి చికిత్స కేంద్రం, జి. జి. హెచ్, విజయనగరం, శ్రీ. ఎస్. మేనక, ప్రోగ్రామ్ కొ-ఆర్డినేటర్, సాతి పాల్గొన్నారు.

తెలుగు సాంస్కృతిక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమైక్య 23వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీలో ఏప్రిల్ 22న జరుగు తెలుగు సాంస్కృతిక మహోత్సవానికి వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సంస్థ జాతీయ అధ్యక్షులు డా.గణగళ్ల విజయ్ కుమార్ కార్యక్రమ వివరాలను వివరించారు. ఇరు తెలుగు రాష్ట్రాలలోని వివిధ రంగాలకు చెందిన విద్య,సామాజిక సేవ, సాంస్కృతిక, నృత్యం, వైద్య, క్రీడా, విధి నిర్వహణ, ఆధ్యాత్మిక సేవ, సాహిత్య తదితర రంగాలకు చెందిన ప్రతిభావంతుల నుంచి పలు అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ ప్రముఖులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఏప్రిల్ 9వ తేదీ లోగా 93913 79903 వాట్సాప్ నెంబర్ కు తమ దరఖాస్తులను పంపించాల్సిందిగా ఆయన కోరారు.

నదుల్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ...!

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నదుల్ని కాపాడుకుంటేనే మానవాళితో పాటు సమస్త జీవరాసులకు మనుగడ అని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు అన్నారు. మంగళవారం ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి అధ్యర్యంలో సమితి ప్రతినిధులు రెడ్డి శ్రీనివాసరావు, కొల్లు రణేషుబాబులతో కలిసి సువర్ణముఖి నదిలో అంతర్జాతీయ నదుల పరిరక్షణ చర్యల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణముఖి నదిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం నదిలోని గంగమ్మ తల్లికి పుష్పాలతో జల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ మానవాళితోపాటు ఎన్నో రకాల జీవజాతుల మనుగడకు నదులే ఆధారం అన్నారు. మితిమీరిన మానవ కార్యకలాపాల వల్ల నదులు స్వచ్ఛతను, ఉనికిని కోల్పోతున్నాయన్నారు. వీటి పరిరక్షణ పట్ల అందరికీ బాధ్యత ఉండాలన్నారు. ముఖ్యంగా నదుల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు లేకుండా చూడాలన్నారు. నదులు కాలుష్యం భారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాజ్యాంగంలోని 51వ అధికరణ ప్రకారం నదులు, సరస్సులు తదితర వాటిని పరిరక్షించడం పౌరుల బాధ్యత అన్నారు. మానవులకు ఏ విధంగా చట్టప్రకారం హక్కులు ఉన్నాయో, నదులకు కూడా అదే విధంగా చట్టప్రకారం హక్కులు ఉన్నాయన్నారు. వాటి హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. నదులు, జలాశయాల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. జలచక్రం, జీవవైవిధ్యానికి ఆధారమైన నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నదులను పూజించే భారతదేశంలో ఏ నది చూసినా కాలుష్యం కోరల్లో, ఇసుక దోపిడీతో చిక్కిశల్యం అవుతున్నాయన్నారు. నదుల ఉనికి ప్రశ్నార్థకమైతే పర్యావరణానికి హాని తప్పదన్నారు. మానవాళితో పాటు సమస్త జీవరాసుల ఉనికికి ప్రమాదమన్నారు. నదుల్లో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టడం, కాలుష్యాన్ని నివారించడం చర్యలు చేపట్టి నదులను పరిరక్షించాలని కోరారు.

ప్రతి వస్తువు కొనుగోలుకు బిల్లు ఇవ్వాల్సిందే ..!

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): వ్యాపారులు ప్రతి వస్తువు కొనుగోలు పై వినియోగదారులకు బిల్లు ఇవ్వాల్సిందేనని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు అన్నారు. మంగళవారం పార్వతీపురం పట్టణంలోని ఆ సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఫోరం నాయకులు జామి శ్రీనివాసరావు, చందక అనిల్ కుమార్, వంగల దాలినాయుడు, వై శ్రీనివాస్ నాయుడు, కె.నారాయణ రావు, బంకురు ప్రకాష్ రావు, కొత్త సన్యాసిరాజు తదితరులు మాట్లాడుతూ వినియోగదారునికి హక్కులు గూర్చి అవగాహన కల్పించేందుకు తగు కార్యాచరణ పురుగుపొందించడం జరిగిందన్నారు. సంబంధిత శాఖ అధికారుల సహాయ సహకారాలతో వ్యాపారులు వస్తువు ధర, తూకం, నాణ్యత, బిల్లు తదితరవి ఖచ్చితంగా పాటించేలా ఇటు వ్యాపారుల్లో, అటు వినియోగదారుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టటం జరుగుతోందన్నారు. వినియోగదారులు కు తమ హక్కులపై అవగాహన లేకపోవడంతో వస్తు కొనుగోలులో మోసానికి గురవుతున్నారని, అందుకే వినియోగదారులకు తమ హక్కుల అవగాహన కల్పించేందుకు ఆయా మార్గాల్లో కార్యచరణ రూపొందించమన్నారు. అలాగే మోసపోయిన వినియోగదారుల పట్ల నిలబడి ఉచిత న్యాయ సేవలు అందించి న్యాయం చేస్తామన్నారు. ముఖ్యంగా వినియోగదారుడు తన హక్కులు గూర్చి అవగాహన పెంచుకోవాలన్నారు. దీనికోసం తమ సంస్థ అహర్నిస్సులు కృషి చేస్తుందన్నారు.

WANTED DISTRIBUTERS

Fitearly

A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

IQ Up-HG

A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

IQ Up-HB

An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.

* Marketing and Business promotion Support is offered for Distributors.

Minimum Investment :

Rs. 25,000/- Only

Atractive profits and lagre Sales assured.

Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

సాంకేతిక సవాళ్లకు యువత సిద్ధం కావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాంకేతిక ప్రగతి, ఆవిష్కరణలు విసిరే సవాళ్లను స్వీకరించడానికి యువత సిద్ధంగా ఉండాలని పల్సస్ సంస్థ సీఈఓ డాక్టర్ జి.శ్రీనుబాబు అన్నారు. మంగళవారం ఏయూ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన ఫార్మశీ కళాశాల 72వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఫార్మశీ కళాశాల విద్యార్థిగా చేరిన నాటి నుంచి నేడు సీఈఓగా ఎదగిన ప్రస్థానం విద్యార్థులకు వివరించారు.

ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యువతలో ఉద్భవించే నవ్య ఆలోచనలు కార్యరూపంలో చూపాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య కె.వి రమణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న బహుళ నైపుణ్యాలను ప్రస్ఫుటం చేయడానికి, అర్థనైజేషనల్ స్కిల్స్ పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు జి.గిరిజా శంకర్, ఏ.కె.ఎం పవార్, కె.ఈశ్వర్ కుమార్, ఎం.మురళీకృష్ణ కుమార్, పి.శైలజ తదితరుల ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పక్కా ప్రణాళికలతో ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బంధంగా నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈ నెల 15 బుధవారం నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు త్వరగా బయలుదేరి సమయానికి ముందే పరీక్షా కేంద్రం చేరుకొని జిల్లాకు మంచి పేరు తెచ్చేలా, బాగాచదవి ప్రరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పక్క ప్రణాళికలతో పరీక్షలు నిర్వహించాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది, పరీక్షా కేంద్రాల వద్ద పోలిస్ బందోబస్తు , జిరాక్స్ సెంటర్ల మూసివేత, చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు ఉంటుందని, పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, త్రాగునీరు వంటివి ఏర్పాటు, అవసరమున్న చోట బస్సు సౌకర్యం వంటివి కల్పించామని , విద్యార్థులు చిన్న పొరపాట్లు కూడా చేయరాదని సూచించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లోపలికి అనుమతి ఉండదని, జిల్లాలో పరీక్ష రాసే విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని గమనించాలి అని తెలిపారు. పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండండి

విజయనగరం: గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత పెరుగుతున్న కారణంగా, వడగాలుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రటనలో కోరారు. ఎల్‌నినో కారణంగా అధిక ఉష్ణోగ్రతలు, పొడి గాలులు వీచే అవకాశం ఉందన్న వాతావరణ శాస్త్రవేత్తల సూచనలను బట్టి ప్రతీఒక్కరూ, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండవేడిమి ఉండే సమయాల్లో వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలని, తప్పనిసరి పరిస్థితిల్లో బయటకు వచ్చే పక్కంలో తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. ఈ వేసవిలో లూజుగా ఉన్న కాటన్ దుస్తులను, తెలుపు రంగు దుస్తులను ధరించడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా వడదెబ్బకు గురైతే, తక్షణం చికిత్సను అందించేందుకు అవసరమైన మందులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

చేయకూడనివి:

ఎండవేడిమి ఉండే సమయాల్లో వీలైనంతవరకు బయటకు రాకుండా ఉండాలి.

ఎక్కువగా ఎండ కాసే ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు మధ్య బయట తిరగకూడదు. ఆరుబయట ఎండలో పనిచేయడం లాంటివి చేయకూడదు.

ఈ వేసవి కాలంలో చల్లని శీతల పానీయాలను త్రాగకూడదు.

రోడ్డ ప్రక్కన అమ్మే కలుషిత ఆహారాన్ని తినకూడదు.

మాంసాహారాన్ని, మసాలాలను తగ్గించాలి.

మద్యం సేవించకూడదు.

పాటించాల్సిన జాగ్రత్తలు:

ఎండ వేడి నుంచి రక్షణ కల్పించేందుకు టోపీలు, గొడుగులు లాంటి పరికరాలను వినియోగించాలి.

బయటకు వెళ్లేటప్పుడు నీళ్లుత్రాగి వెళ్లాలి. అలాగే తమ చెంత మంచినీటిని ఉంచుకోవాలి. బయటనుంచి వచ్చిన వెంటనే గ్లాసుడు నీళ్లు త్రాగాలి

వదులుగా ఉన్న కాటన్ దుస్తులను, తెలుపు రంగు దుస్తులను ధరించాలి.

గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి.

ఎక్కువగా ద్రవపదార్థాలను, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, ఓఆర్ఎస్ లాంటి ద్రావకాలను తీసుకోవాలి.

వడదెబ్బ అంటే ఎంటి ?

ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104.9 డిగ్రీల వరకు పెరిగిపోయి, దానిని నియంత్రించే శక్తిని శరీరం కోల్పోవడమే వడదెబ్బగా పరిగణిస్తారు. నిర్లక్ష్యం చేస్తే ఇది ప్రాణాంతకమవుతుంది.

వడదెబ్బ లక్షణాలు

శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం, వణుకు పుట్టడం, మగత నిద్ర, కలవరింతలు, తలనొప్పి, తల తిరగడం, ఫిట్స్, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితి.

వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఎవరైనా వడదెబ్బకు గురి అయితే, వారిని నీడలో ఉంచి, చల్లని గాలి తగిలేలా చేయాలి.

తడి గుడ్డతో తుడిచి శరీరాన్ని చల్లబరిచేందుకు ప్రయత్నించాలి.

ఉప్పు కలిపిన మజ్జిగను, గ్లూకోజ్, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలను ఇవ్వాలి.

వడదెబ్బకు గురై, అపస్మారక స్థితికి చేరినవారికి మాత్రం నీరు త్రాగించకూడదు.

వారిని వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలి.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 26-03-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488